ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త
మంగళవారం 27, ఆగష్టు 2024 16 పేజీలు



## సిఐడి పంజా..

ఖమ్మంలో పలు హాస్పటల్స్‌పై

సిఐడి కేసులు నమోదు

సిఎంఆర్‌ఎఫ్ నిధుల కోసం

తప్పుడు బిల్లులు

ఖమ్మంలో వెలుగులోకి వచ్చిన


ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాకం

16వ పేజీలో...

## అందినంత దండుకో..




# జేబులు నింపుకో



### అవినీతి మత్తులో ట్రాన్స్‌పోర్ట్ శాఖ

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

రవాణా శాఖ అవినీతి మత్తులో జోగుతోంది. అందినంత దండుకో.. జేబులు నింపుకో అన్నచందంగా తయారయ్యింది. లైసెన్స్‌ల నుంచి మొదలుకుని వాహనాల ఫిట్నెస్, రెన్యూవల్, రిజిస్ట్రేషన్‌లు ఓవర్ లోడ్‌ల పేరుతో అవినీతి సొమ్మును దండుకుంటున్నారు.రవాణా శాఖలో ప్రభుత్వం అందరి ఉద్యోగుల మాదిరిగానే నెలసరి జీతం పొందుతున్నారు. అలాగే వాహనదారులు కూడా అవినీతి తిమింగలాలకి నెలసరి మామూళ్లు ఇవ్వాల్సిందే.రోడ్లపై తిరిగే వాహనాలకు ఓవర్ లోడ్ పేరుతో తనిఖీలు చేసి వాళ్లకు ఆమ్యామ్యాల లోడ్ వేస్తేనే వాహనం ముందుకెళ్తోంది.చట్టాన్ని అతిక్రమించిన వాహనాల యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాల్సిందిపోయి, మామూళ్ల మత్తులో జోగుతుండటంతో ఆశాఖ అబాసు పాలయ్యింది.

2 లో..

ఓవర్ లోడ్ పేరుతో

అదనపు బాదుడే...!

నెలసరి మామూళ్లు

లేనిదే నిద్ర పట్టదు

కాసులు ఇస్తే అంతా

ఓకే..

## కల్తీ పామాయిల్ మొక్కలపై..

# న్యాయ పోరాటం




సత్తుపల్లి-ప్రభాతవార్త

కల్తీ పామాయిల్ మొక్కల వ్యవహారం తెలంగాణా హైకోర్టుకి చేరింది. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పుచ్చకాయల సోమిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ నేడు డబ్ల్యుపి: 23358/2024 గా విచారణకు రాబోతున్నది. ఒక్కసారి తాజా పర్యవసానపు నేపధ్యాన్ని నెమరువేసుకుందాం. ఆయన 2019 సంవత్సరంలో తనకున్న 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పాం సాగు మొదలెట్టగా..,నిజానికి 2023 చివరికల్లా ఫలసాయం చేతికందాల్సి ఉన్నది.

2 లో..

ఆయిల్‌ఫెడ్‌పై హైకోర్టులో

నేడు విచారణ

రూ.లక్షలు

కోల్పోయానంటున్న


బాధిత రైతు

ఇదే బాటలో ఇంకెందరో

రాష్ట్రవ్యాప్తంగా

సంచలనం కానున్న

వ్యవహారం



## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా

ఘనంగా వేడుకలు

- అలరించిన చిన్ని కృష్ణయ్యలు, గోపికలు

వివరాలు లోపలి పేజీల్లో...

## ఏజెన్సీలో 'హైడ్రా' మాటేమిటి.?

హైడ్రా చర్యల పట్ల ప్రజల నుంచి హర్షం వ్యక్తం




8 లో..

# అందినంత దండుకో.... జేబులు నింపుకో

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా కేంద్రమైన ఖమ్మం కార్పొరేషన్ గా విస్తరించడంతో వ్యాపార, వాణిజ్య,విద్య కేంద్రాలు అధిక సంఖ్యలో వేలిశాయి.ఖమ్మంకు చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణినికి ఉపయోగపడే ఇటుకల పరిశ్రమలు వేలిశాయి.అలాగే ఇతర రాష్ట్రాల నుంచి ఖమ్మం బైపాస్ రోడ్డులో గల కూరగాయల మార్కెట్ లో నిత్యం దిగుమతి,ఎగుమతులు కొనసాగుతున్నాయి.అలాగే వ్యవసాయ మార్కెట్ కు నిత్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులు,వ్యాపారులు వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు ట్రాక్టర్లు,టాటా ఏసీ, లారీలతో సరుకులను విక్రయాలకు తీస్తుంటారు.

ఖమ్మం రూరల్,ముదిగొండ మండలాల్లో గ్రానైట్ క్వారీలు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి.అలాగే క్వారీల నుంచి రా మెటీరియల్ , గ్రానైట్ ఫ్యాక్టరీలలోకి తరలిస్తారు.200 ల వరకు గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి.

అక్కడ నుంచి తయారయిన సరుకును దేశంలోని ఆయా రాష్ట్రాలకు రవాణా అవుతుంటాయి.అలాగే రాజస్థాన్ ప్రాంతం నుంచి మార్బుల్ ను పెద్ద ఎత్తున ఖమ్మంకు దిగుమతి చేసుకుని వ్యాపార వర్గాలు తమ వాణిజ్య వ్యాపారాలను జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో క్రయ,విక్రయాలు జరుపుతుంటారు.

కూరగాయలు నుంచి మొదలుకుని వ్యవసాయ ఉత్పత్తులు,గ్రానైట్, మార్బుల్ రాళ్ళ వరకు ఓవర్ లోడ్ పేరుతో వాహనాల ను రవాణా శాఖ అధికారులు తమ ప్రైవేట్ వ్యక్తులతో రోడ్డుపై నిలుపుదల చేసి మామూళ్లు దండుకోవడం లో వాహనదారులు లబోదిబోమంటున్నారు.మామిడి కాయ సీజన్ లో సరుకు హైద్రాబాద్ కు రవాణా అవుతోంది.వాహనాన్ని ఆపి ఉంచితే సరుకు పాడై పోతోంది కనుక గత్యంతరం లేక వ్యాపారులు జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. కూరగాయలు,పండ్లు రోజువారీ రవాణా కావాల్సిందే.ఒక్క రోజు నిలిపిన కూరగాయలు పాడైపోతాయి.

దింతో ట్రాన్స్పోర్ట్ శాఖ సిబ్బంది అడిగినంత ముడుపులు ఇవ్వక తప్పడం లేదని వాహనాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరకు కోడి గుడ్లు,కోళ్లను,గొర్రెలను,మేకలను రవాణా చేసే వాహనాలను కూడా వీళ్ళు వదలడం లేదు.

**ముడుపులు ఇస్తే రోడ్లపైనే వాహనాలు నిలపవచ్చు....**

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి,జగ్గయ్య పేట,భద్రాచలం ఏజన్సీలోని గోదావరి నది పరివాహక ప్రాంతం,మండవ నుంచి ఇసుక లారీలు భారీ ఎత్తున ఖమ్మం శివారు ప్రాంతాలైన శ్రీశ్రీ సర్కిల్, వరంగల్ క్రాస్ రోడ్డు,కోదాడ అడ్డరోడ్డు,బోనకల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఇసుక లారీలు యథేచ్ఛగా ఓవర్ లోడ్ తో రవాణా అవుతుండటంతో రహదారులు డబ్బతిని గుంతలు ఏర్పడుతున్నాయి.అలాగే కొందరూ గ్రానైట్ వ్యాపారులు మితిమీరిన లోడ్లతో రోడ్లపై వాహనాలను నడుపుతున్నారు.

ఇలా ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనదారుల నుంచి నెలసరి మామూళ్లు రవాణా శాఖ అధికారులకు అందుతున్నట్లు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.తన గుట్టు బయట పడకుండా ఉండేందుకు కార్యాలయంలో తన అనుయాయులైన కొందరికి నెలవారీ మామూళ్లు ఇవ్వడం పరిపాటిగా మారింది.

మామూళ్లకు కక్కుర్తి పడి అనధికారికంగా ఓవర్ లోడ్ తో తిరుగుతున్న వాహనాలను నియంత్రించక పోవడంతో రహదారులు ఆనవాళ్లు కోల్పోతున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈశాఖకు పట్టిన అవినీతి జాఢ్యాన్ని ఉన్నతిధికారులు నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రజానీకం కోరుతోంది.

**జిల్లాలో ప్రస్తుతం ఉన్న వాహనల సంఖ్య.....**

జిల్లావ్యాప్తంగా అన్ని రకాల వాహనాలు కలుపుకుని 4,86,956 ఉన్నాయి.

వాహనాలు.. సంఖ్య

1.
ఆటో రిక్షాలు- 30898

2.గూడ్స్ వాహనాలు..14062

3.మోటార్ సైకిల్స్ మోపెడ్స్...18833

4.మోటార్ క్యాబ్స్..
2193

5.మోటార్ కార్లు...32521

6.మోటార్ సైకిల్...338112

7.వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్ల
...13533

8.వ్యాపార పరమైన ట్రాక్టర్లు...8105

9.వ్యవసాయ ట్రాక్టర్
ట్రైలర్లు...9847

10.వ్యాపార ట్రైలర్ ట్రాక్టర్లు ...7431

ఇతర వాహనాలు........
11421

మొత్తం వాహనాల సంఖ్య 486956 ఉన్నాయి.

# కల్తీ పామాయిల్ మొక్కలపై న్యాయపోరాటం

**(మొదటి పేజీ తరువాయి..)**

దగ్గర దగ్గర నాలుగేళ్ళు పెంచిన ఈ తోటలో 200కి పైగా చెట్లు చూడ్డానికి దున్నపోతుల్లా పెరిగాయే తప్ప., వాటికి కనీసం పూత కాత లేకపోవడంతో బాధిత రైతు అయోమయంలో పడ్డాడు. ఏం చేయాలో తెలియదు ఎవరికి చెప్పుకోవాలో అంతకన్నా దిక్కులేని పరిస్థితుల్లో తెలంగాణా ఆయిల్‌సీడ్ గ్రోయర్స్ సంఘ నాయకులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి సాయంతో.,విషయాన్ని బాహ్య ప్రపంచానికి తెలియజేశారు. దీనిపై ప్రభాతవార్త మాత్రమే వరుస కథనాలను అందించింది. హాఫ్‌టైప్ ప్లాంట్స్ విచ్చలవిడిగా రైతులకు చేరాయని, ఈ నకిలీలతో రైతాంగం నానా అవస్థలు పడుతున్నదని వివిధ కోణాల్లో పలుమార్లు ఈ దుష్టా ంతంమీద స్పందించిన క్రమంలో...ఇలాంటి బాధితులు ఇంకెందరో వెలుగులోకి వచ్చారు. పెద్దఎత్తున కల్తీల కల్లోలం వీధిన పడింది. గత్యంతరం లేని పరిస్థితుల్లో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ లోని రిటైర్డ్ నిపుణులూ దీనిపై తమదైన శైలిలో స్పందించడం మొదలెట్టారు. “గట్లు-పుట్టలు-నీరెక్కువ-లేదా నీరు తక్కువ-రైతు నిర్లక్ష్యం” వంటి మూసవ్యాఖ్యానాలతో పబ్బం గడపాలని చూశారు. ఇవి హాఫ్‌టైప్ అని, ఇక ఎందుకూ పనికిరావని స్పష ంగా తెలుస్తున్నా ఆ నిజాన్ని ఒప్పుకోడానికి సాహసించకుండా, ఇంకా ఏవేవో ఉప్పుచప్పుని మాటలు చెప్పాలని చూశారు. తప్పుందా నేలది..రైతుది అన్నట్లుగా పొంతనలేని కబుర్లు చెప్పారు. ఈదశలో హార్టికల్చర్ వారు మాత్రం నిజాయితీగా నివేదికలు సిద్ధంచేయడంతో.,ఫెడరేషన్‌కి దిక్కుతోచని స్థితి ఎదురైంది. ఈసందర్భంగా ఈ రెంటిమధ్యా మనస్పర్థలు కూడా పొడసూపాయి. ఆ తర్వాత ఉచిత మొక్కల పథకాన్ని తెరమీదకు తెచ్చారు. నాలుగైదేళ్ళ తోటల్లో 11 నెల్ల పసికందుల్ని నాటితే అవెప్పుడు మనుగడ సాగించాలో తెలియని దుస్థితి దాపురించింది. ఇది సాధ్యంకాదని ప్రఖ్యాత శాస్త్రవేత్త బిఎన్ రావు కూడా మొన్ననే అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన సదస్సులో చెప్పారు కదా. ఇలాంటి నేపథ్యంలోఇవేమీ తనకు న్యాయం చేయవని భావించిన సోమిరెడ్డి ఇప్పుడు హైకోర్టుని ఆశ్రయించారు. తనకు రూ.60లక్షల నష్టపరిహారం ఇప్పించాలని అబ్యర్థించారు. ఈరోజు బెంచ్‌ముందుకు పిటిషన్ వస్తుంది. గౌరవ న్యాయమూర్తి ఏం నిర్ణయం తీసుకుంటారో అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ కల్లోలం మీద ఎప్పటికప్పుడు వరుస కథనాలను అందించడానికి రైతు పక్షాన ప్రభాతవార్త ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

# ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య



**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారు సోమవారం భక్తులకు ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవా కాలం అభిషేకం నిత్య బలిహరణం తదితర నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కళ్యాణం వైభంగా నిర్వహించారు. రామాలయానికి అనుబంధ ఆలయాలు అయినా లక్ష్మీ తాయారమ్మ వారికి, ఆంజనేయ స్వామివారికి కూడా ముత్యాలతో అలంకరణ నిర్వహించారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



మండల పరిదిలోని పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈనేపథ్యంలో మద్యాహ్నభోజనాన్ని, హాస్టల్ మెస్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి మెనూ పాటిస్తూ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పౌష్టికాహారం అందించాలని అన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**-ఎమ్మెల్యే పాయం**

**-లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండల పరిదిలోని మొరంపల్లి బంజర గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ సుమారు రూ.14లక్షల చెక్కుల 38 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, పేదల ప్రభుత్వం అని, పేదలకు అండగా ఉంటుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు పేద వర్గాలకు లబ్ధి చేకూర్చాలని ప్రవేశ పెట్టామన్నారు. ఉచిత కరెంటు విషయం, ఉచిత గ్యాస్, రైతులకు రుణమాఫీ ద్వారా ఇప్పటికే అన్ని వర్గాలు ప్రజలు లబ్ది పొందారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గంలో ఉన్న పేదలకు అత్యదికంగా అందే విధంగా చేస్తానని, అలాగే మీ మండలంలో మీ గ్రామంలో ఉన్న ప్రతి సమస్య నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని, మన ప్రభుత్వం ఏర్పడ్డ కొన్ని రోజుల్లోనే సారపాక గ్రామంలో మూడున్నర కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించామని, అలాగే బూర్గంపహాడ్ మొత్తం మీద రూ.2కోట్ల పైనే వ్యయంతో సీసీ రోడ్లు మంజూరు చేశానని, బూర్గంపహాడ్ మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు కోలాహలంగా భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దర్శనారికి బారులు తీరారు. ఉదయం 9 గంటలకు అభిషేకముల అనంతరం అష్టోతర సహస్త్రనాయ పూజలు జరిగాయి. కన్నులవిందగా స్వామిని దర్శించుకుని ఆనందించారు. సాయంత్ర 5 గంటలకు ఉట్లు కొట్టు కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్ హాజరై ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకస్వాములు పాల్గొన్నారు.

**వండర్ కిడ్స్ ప్లే స్కూల్‌లో..**

స్థానిక వండర్ కిడ్స్ ప్లే స్కూల్లో యాజమాన్యం శ్రీ జైన మణికంఠ, మృదుల దంపతుల కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు రకరకాల వేషధారణలతో పాఠశాల ప్రాంగణం అంతా అలరించారు. ఉట్టి కొట్టుడు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉట్టి కొట్టడం చూసి సంతోషాపడ్డారు. శ్రీ కృష్ణుని అవతారంలో, గోపికలా అవతారంలో చాలా ముగ్ధమనోహరంగా పిల్లలు అలరించారు. స్కూల్ ఉపాధ్యాయులు సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**భద్రాఛలం శ్రీకృష్ణ ఆలయంలో..**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మిథిలా స్టేడియం దగ్గరలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతరాలయంలో స్వామివారిని అర్చకులు విశేషంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణయ్య దర్శించుకుని నీలి మేఘశ్యామా గోవర్ధనగిరి దారి,హరే రామ హరే కృష్ణ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కోదండరామ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలి



**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కోదండరామ్‌కు ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పదవిని ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కేయూ రిటైర్డ్ ఉద్యోగ సంఘం బాధ్యులు తెలిపారు. సోమవారం కేయూ గెస్ట్‌హౌస్‌లో (కుర్తా) కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ప్రొ.కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి అప్పగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే కోదండరామ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఏకగ్రీవ తీర్మాణాన్ని ఆమోదింపచేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేయడమే కాకుండా వేలకొద్ది అధ్యాపకుల ఖాళీలను నింపకుండా విద్యాబోధనకు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన నిధులు సమకూర్చకుండా ఉన్నత విద్యను, విశ్వవిద్యాలయాలను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యారంగ సమస్యలు పరిష్కరించి విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి విధాన నిర్ణయ ప్రక్రియలో ప్రొ.కోదండరామ్‌కు చురుకైన పాత్ర కల్పించాలని అందుకోసం ఆయనకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియచేశారు. ప్రొ.కోదండరామ్ విద్యావ్యవస్థలో అపార అనుభవం ఉండడం వలన సమస్యలపై పూర్తి అవగాహన ఉండడం చేత ఇటు అధ్యాపకులకు, విద్యార్థులకు, మేధావులకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ విద్యాభివృద్ధికి తగిన కృషి చేయగలుగుతారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో కుర్తా కార్యవర్గ అధ్యక్షులు ఎ.సదానందం, ఉపాధ్యక్షులు ఎర్రగట్టు స్వామి, జనరల్ సెక్రటరీ వి.రవీందర్, జాయింట్‌సెక్రటరీ వి.క్రిష్ణారెడ్డి, కోశాధికారి జి.వీరన్న, సభ్యులు కె.సుధాకర్, సమ్మయ్య పాల్గొన్నారు.

# ఓరుగల్లులో ఘనంగా కృష్ణష్టమి వేడుకలు

## చిన్ని కృష్ణుని గోపికల వేశాదారణలతో హల్‌చల్ చేసిన చిన్నారులు

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త**

కృష్ణాష్టమి సందర్భంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని వాడవాడన పలు కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చిన్నికృష్ణుడి గోపికల వేశాదారణలు పలువురిని అలరించాయి. కృష్ణాష్టమి సందర్భంగా దేవాలయాలు కిటకిటలాడగా కొన్ని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా ఉట్టికొట్టడం లాంటి కార్యక్రమాలు, చావడీలలో గ్రామాల్లోని కూడళ్లలో యువకులు ఏర్పాటు చేసి ఉట్టి కొట్టే పండుగను ఘనంగా జరిపారు. నగరంలోనే కాకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు వేశాదారణలతో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం విషేశం.

**మల్లికాంబ మనోవికాస కేంద్రంలో....**

బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కంపేద్రంలోని చిన్నారులతో కలిసి కృష్ణజన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణపరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని తెలిపారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వ, జీవన విధానం నాటికలియుగంలోనూ మనకు గొప్ప ప్రేరణనిస్తాయని తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలను మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన బాండాగారమని పేర్కొన్నారు.అనంతరం కృష్ణుని గోపికల వేషదరలో అలరించిన చిన్నారులను ఎంపీ.డా.కడియం కావ్య మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డీ.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో....**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకొటున్నారని అన్నారు. సర్వమానవాళికి భగవద్గీత సారాంశం ఒక స్పూర్తిదాయకంగా నిలుస్తోందని అన్నారు. శ్రీకృష్ణుడు సత్యమార్గాన నడిచారని, ధర్మవైపు నిలిచారని తెలిపారు. సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్‌యాదవ్, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జోరిక రమేష్, కోటేశ్వర్‌రావు, ఖలీల్, జానకిరాములు, రవీందర్‌రావు, ప్రభాకర్, వేణు, సంపత్, శ్రీధర్, రఘు, రామ్మూర్తి, వెంకన్న, శరత్, ప్రశాంత్, వీరు, శ్రీకాంత్‌చారి, రాకేష్‌యాదవ్, ప్రణయ్, కుమారస్వామి, రాజశేఖర్, ప్రవీణ్, పావణి, దేవమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

**ఎస్ఎంఆర్ హైస్కూల్‌లో....**

హనుమకొండ నక్కలగుట్టలో ఎస్ఎంఆర్ హైస్కూల్లో సోమవారం ఉదయం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు బలరాముడు గోపికల వేషదారణలో అందంగా పాఠశాలకు వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణుగు గోపికలతో కలిసి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమం పాఠశాలలో యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ హైస్కల్ డైరెక్టర్ మీనా, ముక్తేశ్వర్, ప్రిన్సిపాల్ జయ, టీచర్స్ అనిత, సాగరిక, సుజాత, శ్రీదేవి, రోజా, సుహాసిని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని....**

హనుమకొండ 61వ డివిజన్ ఫాతిమానగర్(నాన్యతండా)లో నిర్వహించిన శ్రీకృష్ణష్టమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి భగవాన్ శ్రీకృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల్లో మొదట ఉట్టికొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణజన్మాష్టమి అనగానే ప్రతి ఇంట్లో గోపికమ్మలు, చిన్ని కృష్ణులు వేశాదారణతో తల్లిదండ్రులు ఎంతో సంబరపడుతారని అన్నారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలని గుర్తు చేశారు. భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ భగద్గీతలో చెప్పిన ప్రతి అంశాన్ని ఆచరణలో నడుపుతూ రాభోయే తరానికి స్పూర్తిదాయకంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.









# మామకు తలకొరివి పెట్టిన కోడలు



**కేసముద్రం, ఆగస్టు 26, ప్రభాతవార్త**

తల కొరివి పెట్టడానికి కొడుకులు, కూతుళ్ల లేకపోవడంతో మామ మరణిస్తే ఆయన అంత్యక్రియల్లో కోడలే తలకొరివి పెట్టిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కాట్రపల్లి గ్రామానికి చెందిన యాటగాని వెంకటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన ఇద్దరు కొడుకులు కూడా అకాల మరణం చెందగా వెంకటయ్య అంత్యక్రియల కార్యక్రమంలో తలకొరివి పెట్టేందుకు ఎవరు లేకపోవడంతో ఆయన కోడలే ఈ క్రతువు నిర్వహించేందుకు ముందుకొచ్చి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఇదిలా ఉండగా వీరయ్య అంతిమయాత్రలో అదే గ్రామానికి చెందిన టిపిసిసి మాజీ సభ్యుడు గుగులోతు దస్రునాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదరబోయిన సూరయ్య పాల్గొని తమ సంతాపాన్ని తెలిపారు.

# జమలాపురం గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

మండలంలోని జమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హరిజన, గిరిజన గూడల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముందువరుసలో ఉన్నాయన్నారు. అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కానంరగెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, శ్రీనివాస్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ, సోమవారం మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య, బండి సాయిలు, బాల మల్లేశం, కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 163వ జాతీయ రహదారిపై లారీ బోల్తా

**గోవిందరావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

163వ జాతీయ రహదారిపై గోవిందరావుపేట మండలంలోని పసర గుండ్లవాగు సమీప ప్రాంతంలో సోమవారం ఇసుక టిప్పర్ లారీ వెనుక కుడి ఎడమ టైర్లు పేలడంతో టిప్పర్ ఇసుక లారీ అదుపుతప్పి బోల్తా పడింది. కుడివైపుకు ఉన్న అడవి సర్వీస్ రోడ్లకి దూసుకొచ్చి బోల్తా పడింది. ఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పిందని పసర గ్రామ స్థానికులు అన్నారు.






## వైట్‌నాగారం గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో మండల పరిధిలో వైట్ నాగారం గ్రామంలో సోమవారం ఇంటింటి సర్వేను నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో వైద్యశిభిరాన్ని నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిదిలోని మొరంపల్లిబంజరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హస్పిటల్లో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఓపీ రిజిస్టర్, మెడిసన్ స్టోర్ రూం, రక్త పరీక్ష కేంద్రం, బెడ్‌లు, డెలివరీ రూమ్స్‌లను పరిశీలించి వైద్య సేవలు పట్ల డా.సాహితిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కోసం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి ప్రజలు ఆరోగ్యంమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని, అన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని నాగినేనిప్రోలు గ్రామపంచాయతీ గొమ్మూరు కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బాగంగా చిన్నారులు కృష్ణుని గోపిక వేషంలో అలరించారు. ఉదయం నుంచి కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంలో గ్రామపెద్దలు మహిళలు యువత, కాలనీవాసులు పాల్గొన్నారు.



# మానవాళి మనుగడకే ముప్పుగా మారిన కోతులు, కుక్కలు

**-తక్షణమే మెల్కొనకపోతే జనజీవనం అస్తవ్యస్తం**

**-శాశ్వత పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా**

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**

మహబూబాబాద్,ఆగష్టు26,ప్రభాతవార్త



మానవాళి మనుగడకే కోతులు, కుక్కలు, దోమలు ముప్పుగా మారాయని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగం తక్షనమే మెల్కొనకపోతే జనజీవనం అస్తవ్యస్తం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇప్పుడు సామాజిక సమస్య అని తెలంగాణ ప్రజలను ఆర్థికంగా దెబ్బతీసే సమస్య అని దీంతో ప్రజలు బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నారన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కోవాలన్నారు. జీవకోటి మద్య సమతూల్యం ఎంత అవసరమో మానవాళి రక్షణకు చర్యలు తీసుకోవడం అంతే అవసరం అన్నారు. ఈ సమస్యను శాసనమండలిలో లెవనెత్తానని దీన్ని అత్యవసరమైందిగా, ప్రాధాన్యత ఇవ్వాల్సిన విషయంగా తీసుకొని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణలో కోతులు, కుక్కలు కరువడంతో 342కేసులు నమోదైనట్లు తెలిపారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఒక్కటే వార్త వినిపిస్తుంది. కోతులు, కుక్కలు చిన్నపిల్లలపై దాడులు చేసి చంపేస్తున్నాయని వింటున్నామని అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, ప్రజాసంఘాలు కలసికట్టుగా కృషిచేయాలన్నారు. తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ రంగం పూర్తిగా మారిపోయిందని కోతుల తాకిడితో రైతులు పంటల తీరును మార్చుకున్నారన్నారు. ప్రస్తుతం సాగుచేస్తున్న పంటలకు నష్టం వాటిల్లుతుందని ఉత్పాదకత కోల్పోవడం, తాము ఎంచుకున్న పంటలను సాగుచేయలేకపోవడం వల్ల రైతంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుం దన్నారు. తెలంగాణలో కోతుల కాటుకారణంగా ప్రతి సంవత్సరం అనేక మరణాలు నమోదు అవుతున్నాయని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వాటి బారి నుండి రక్షించుకోవడానికి మానవులు ఖర్చు చేయాల్సి రావడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. కోతులు, కుక్కల బారి నుండి మనుషులను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి లెటర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు రవి, మంగళంపెల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న, ఎడ్ల వేణు, కరుణాకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో డిజేలకు అనుమతి లేదు

**-మరిపెడ ఎస్సై బి.సతీష్**

మరిపెడ,ఆగష్టు26,ప్రభాతవార్త



సెప్టెంబర్ 7న నిర్వహించే గణేష్ ఉత్సవ మండపాల్లో డిజెలకు అనుమతి లేదని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవ మండపాల నిర్వహకులు 24గంటలు అందుబాటులో ఉండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. మంటపాల వద్ద మండే వస్తువులు, టపాసులు ఉంచరాదని, డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైకుల కొరకు పై అధికారుల అనుమతి పొందాలన్నారు. అదేవిధంగా స్థలం యొక్క యజమాని, విద్యుత్‌శాఖ అనుమతి పొందాలన్నారు. అధిక శబ్ధం వచ్చే విధంగా సౌండ్ పెట్టరాదన్నారు. మండపాల వద్ద మద్యపానియాలు, జూదం ఎదైనా చట్టవిరుద్ధమైన, సంఘ వ్యతిరేకమైన పనులు చేయరాదన్నారు. మంటపాల వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. ఎదైనా అత్యవసరమైతే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పెషంట్‌ల వివరాలు జిల్లా కార్యాలయానికి తెలియజేయాలి

మహబూబాబాద్,ఆగష్టు26,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు పెషంట్ల వివరాలు నమోదు చేసుకొని ఎంతమందికి పరీక్షలు నిర్వహించారు నివేదికను ప్రతిరోజు జిల్లా వైద్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న జ్వర పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరబాదితుల యొక్క గ్రామం, ఇంటి నెంబరు, సెల్‌నెంబరు, పూర్తి చిరునామను నమోదు చేసుకోవాలన్నారు. పరీక్షల అనంతరం డెంగ్యూ, మలేరియా పాజిటివ్ నిర్ధారణ అయినచో చికిత్స అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో తిమోపాస్, బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ వేయించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకొని ఎవరైనా డెలివరికి దగ్గర్లో ఉంటారో వారిని అడ్మిట్ చేసుకొని నార్మల్ డెలివరి అయ్యేలా చూడాలన్నారు. ఎవరు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు శ్రీలత, శైలజ, ఆశాలు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రవీందర్‌రావుపై కేసు నమోదు చేయాలి

**-టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ దేవేందర్ ఫిర్యాదు చేసిన ఘనపురం అంజయ్య**

మహబూబాబాద్,ఆగష్టు26,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మహబూబాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ పెండ్యాల దేవేందర్‌కు పిర్యాదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని పట్టుకొని తీవ్రస్థాయిలో చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల రవీందర్‌రావు ఇంటి ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీకి అహంకారం పెరిగి ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడ్డారని అన్నారు. ఎస్సారెస్పి కాలువను ఆక్రమించుకొని బి.ఈడి కాలేజిని నిర్మించుకున్నారని ఆరోపించారు. నువ్వు చేసిన తప్పుడు పనులను కచ్చితంగా సిఎం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దస్రునాయక్, పింగ్రాల రాందాసు, తోట వెంకన్న, వీరేందర్, వెంకటేశ్వర్లు, గుంజె హన్మంతు, సింగం మనోహర్, వరప్రసాద్, సతీష్, ఫజాయ్, కృష్ణ, సంతోష్, రాము, వెంకన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూ సెంటర్,ఆగష్టు26,ప్రభాతవార్త



శ్రీ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందురోజే పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులకు శ్రీకష్ణ,గోపికమ్మల వేషాధారణలు వేయించి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కుంటుంబంలోని మహిళలు తమ పిల్లలకు శ్రీకష్ణ, గోపికమ్మల వేషాధారణలు వేయించి మురిసిపోయారు. యాదవులకు ప్రీతిపాత్రమైన పర్వదినం సందర్భంగా జిల్లాకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో యాదవులు పురవీదుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి వాటిని కొట్టేందుకు యాదవులు పోటీ పడ్డారు. అందుకే ఈ పండుగను ఉట్లపండుగ అని కూడా అంటారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలకు, కృష్ణమందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దుష్ట శిక్షణ శిష్టరక్షణ కోసం మహా విష్ణువు తన ఎనిమిదవ అవతారంగా అవతరించిన ఈ కృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణున్ని పూజించారు.

# మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకొని పతకాలు గెలుపొందాలి

**- అండరన 14 జిల్లాస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు**

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకొని పతకాలు గెలుపొందాలని క్రీడా సంఘాల ప్రతినిధులు అన్నారు. ఈ నెల 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ఇంక్లైన్‌లోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ముందస్తుగా అండర్



14 జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 60 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనగా ఈ పోటీలను సీనియర్ కరాటే మాస్టర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు



ఆదినారాయణ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం బాల బాలికలకు వివిధ కేటగిరిలలో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో తలపడి అత్యంత ప్రతిభ కనపర్చి క్రీడాకారులు గెలుపొందగా అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాశీహుస్సేన్ గెలుపొందిన బాల బాలికలకు సర్టిఫికెట్లు, పతకాలను అందించారు. అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.నిహారిక ఆధ్వర్యంలో జరిగిన కారర్యక్రమంలో ఇనిగాల మొగిలి, కే.శ్రీనివాస్, కృష్ణ, సభ్యులు, కోచ్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*చంద్రుగొండ, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలోని అన్ని పంచాయతీల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు చేశారు. చిన్న పిల్లలకు కృష్ణుడి వేషధారణ వేయించి పండుగ జరుపుకున్నారు. సాయ ంత్రం సమయాల్లో ఆలయాల ముందు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం గొల్లగూడెం రైటర్‌బస్తీకి చెందిన రహీనా, యాకూబ్‌పాషా దంపతుల కుమార్తె అమీనా పుట్టకతోనే న్యూరోజనిక్ బ్లాడర్, కాన్స్టిపేషన్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతోంది. ఈ సమస్యలను పాప ఏడు నెలల వయస్సులో డాక్టర్లు గుర్తించారు. 2019లో మలమూత్రాలను విసర్జనకు కృత్రిమంగా తొలగించేందుకు వైద్యులు అగ్మంటేషన్ సిస్టోప్లాస్టి, మానిటీ, ఎంఏసీఈ ప్రత్యేక శస్త్ర చికిత్స చేశారు. అప్పటి నుంచి పీడిరగ్ ట్యూబ్స్ ద్వారా మేమే ఈ ప్రక్రియను ప్రతీ రోజు 3 గంటలకు ఒకసారి చేయాల్సి ఉంటుంది. లక్షలు వెచ్చించి శస్త్ర చికిత్స చేయించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఇది జీవితకాల సమస్య అని వైద్యులు తెలిపారు. దీంతో మంత్రి పొంగులేటిని కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. ప్రతీ నెలా కనీసం రూ.15 వేలు ఖర్చు అవుతుంది. తమను ఆదుకోవాలని వేడుకున్నారు. పాపకు పింఛన్ మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, కూరపాటి రాజేష్, అంబటి శ్రీను, మహ్మద్, నవీన్, సందీప్, మౌనిష్, కేతన్, ఊటుకూరి విజయ్, ఊటుకూరి నవీన్‌లు పాల్గొన్నారు.



# పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
కాంగ్రెస్ నాయకుడు అజ్మీరా పూర్ణ కుటుంబాన్ని రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుడు పూర్ణ తండ్రి అజ్మీరా ఉమ్లా నాయక్ (60) ఈనెల 13న మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి సోమవారం పట్టణంలోని 20వ వార్డులోని పూర్ణ స్వగృహాన్ని సందర్శించారు. ఉమ్లా నాయక్ చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఉమ్లా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే వాడని గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల సంఘీభావం వ్యక్తం చేశారు. ఆత్మకు శాంతి చేకూరాలని, పూర్ణ సతీమణి 20వ వారునడ కౌన్సిలర్ అజ్మీరా సుజాతతో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆళ్ల మురళి, నాగ సీతారాములు, గోపాలరావు, కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, వై.శ్రీనివాస్‌రెడ్డి, సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*పాల్వంచ టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం పట్టణంలోని గాంధీనగర్‌లో సిద్దార్థ పాఠశాలలో నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలు, గోపిక వేషధారణలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించి నటువంటి ఉట్టికొట్టే వేడుకలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి పగలగొట్టారు. పాఠశాల యాజమాన్యం బండి లక్ష్మణ్ మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని, అదే విధంగా ఈ ఏడాది ఎక్కువశాతం చిన్నారులు పాల్గొనే నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.






# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- కన్నుల పండువగా ఉట్టికొట్టే కార్యక్రమం**

*పినపాక, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ఇ



బయ్యారం గ్రామంలో గల శ్రీ కృష్ణుడి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. చిన్ని కృష్ణయ్యకు ప్రీతిపాత్రమైన పాలు, నెయ్యి, వెన్న నేపద్యంలో సమర్పించారు. గ్రామాల్లో తల్లిదండ్రులు పిల్లలకు కృష్ణుడు, గోపిక వేషాలు వేసి మురిసిపోయారు. కృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడానడరు. అదే విధంగా గోపాలరావు పేట గ్రామంలో కురుమా గొల్లల ఆరాధ్యదైవం శ్రీకృష్ణుడు జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి కావడంతో గ్రామంలోని యాదవులు గ్రామ ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ప్రతీ రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలి

**- పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలి**

**- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై నరేష్‌తో మాట్లాడుతూ... వదిలి వెళ్లిన వాహనాలపై దృష్టి సారించాలని, అసలైన



ఓనర్లను ట్రేస్ చేయాలన్నారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే ద్విచక్రవాహనాలను అదుపులోకి తీసుకోవాలని, ప్రతీరోజు వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని, హెల్మెట్‌తో పాటు అన్ని పత్రాలు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం సిబ్బంది, హోం గార్డులు, కానిస్టేబుళ్లతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృత్తిపరంగా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. ఎండలో విధులు నిర్వహించే సమయంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు.



## పాల్వంచలో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగష్టు 26 - ప్రభాతవార్త:



పాల్వంచలో మంత్రి పొంగులేటికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పాల్వంచలో నూతనంగా నిర్మించిన ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పాల్వంచలోని జెన్కో కాలనీ ఎదురుగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటికి స్వాగతం పలికారు. శాలువ కప్పి బొకేతో సత్కరించారు. అనంతరం వాహన ర్యాలీతో ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో నాయకులు బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తనతయ్య, కొండం వెంకన్న, జాలె జానకిరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, కాపరినత వెంకటాచారీ, చింతా నాగరాజు, చౌగాని పాపారావు, తుమ్మల శివారెడ్డి, కందుకూరి రాము, చాంద్‌పాషా, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, ఒలపల్లి రాంబాబు, పాబోలు నాగేశ్వరరావు, బానోత్ అనిత, బానోత్ బాలాజీ పాల్గొన్నారు.

## పాల్వంచలో కాటూరి లీగల్ అసోసియేట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగష్టు 26 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పరిధిలోని ఎంఆర్‌వో ఆఫీస్ రోడ్‌లో పోలీస్ పెట్రోల్ బంక్ పక్కన నలుగురు లాయర్లు నూతనంగా ఏర్పాటు చేసిన కాటూరి లీగల్ అసోసియేట్స్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచకు చెందిన లాయర్లు కాటూరి సంజీవరావు, ఎస్.నరసింహాచారీ, కాటూరి రోహిత్, కే.బిందుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో కోర్టులకు సంబందించిన సలహాలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, వై.వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్‌రెడ్డి, కాపర్తి వెంకటాచారీ, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్‌రావు, పులి సత్యనారాయణ, చాంద్ పాషా, ఒలపల్లి రాంబాబు, మల్సూర్, ప్రభాకర్, తోగ్గూడెం కేసరి రాంమూర్తిలు పాల్గొన్నారు.

## త్రివేణిలో మదర్ థెరిస్సా జయంతి

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 26 - ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో మాతృమూర్తి మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. పొరుగు వారికి సాయం చేసే విషయంలో ఈ తరం వారు మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, క్యాంపస్ ఇంచార్జ్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మథర్ థెరిస్సా జయంతి వేడుకలు

పాల్వంచ టౌన్, ఆగష్టు 26 - ప్రభాతవార్త:

విశ్వమాత మథర్ థెరిస్సా 115వ జయంతిని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ పరిధిలోని కేటీపీఎస్‌సీ గేట్ వదనద ఉన్న ప్రాజెక్టు హాస్టల్‌లో ఉన్న విశ్వమాత మథర్ థెరిస్సా విగ్రహానికి కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. కడు పేదల పెన్నిధి మదర్ థెరిస్సా, అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న కరుణమయి మథర్, కుష్ఠ రోగులకు సేవలు చేసిన సహృదయురాలు థెరిస్సా, వికలాంగులకు, నిరాశ్రయులకు, క్షతగాత్రులకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కటుకూరి వెంకటేశ్వర్లు, మహేష్, బిక్షపతి, గఫార్, జర్పుల సేత్రాం, లచ్చా, మోహన్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, కటుకూరి రేణుక, బర్ల విజయ, కిన్నెర శిరోమణి, హలివేలు, బానోత్ లీలా, మోకాళ్ల మంగ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ మంత్రి పొంగులేటిని కలిసిన చిన్నారి విశ్వామిత్ర

చుంచుపల్లి, ఆగష్టు 26 - ప్రభాతవార్త:



మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్ జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిశారు. తనకు మూడు సంవత్సరాల వయస్సు ఉన్నప్పటి నుంచి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ రోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటుతున్నానని, ఇప్పుడు తనకు ఐదు సంవత్సరాలు అని, ఇప్పటికే 3 వేల మొక్కలు పైగా నాటడం జరిగిందని అన్నారు. ప్రముఖులకు మొక్కలు ఇచ్చి పర్యావరణ కోసం ప్రచారం చేస్తున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చిన్నతనంలోనే సేవా భావం అలవర్చుకోవడం గొప్ప విషయమని చిన్నారిని మంత్రి అభినందించారు.

## 18 రోజులు అయినా దోషులను ఎందుకు అరెస్టు చేయలేదు

- జూడోపై లైంగిక దాడులకు ప్రభుత్వ వైఫల్యాలే కారణం

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 26 - ప్రభాతవార్త:



బెంగాల్ ఆర్జికార్ ప్రభుత్వ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ మౌమితపై ఆగస్టు 9న రాత్రి హాస్పిటల్‌లోనే దారుణంగా అత్యాచారం చేసి హత్యచేసి 18 రోజులు అయినా ఇంత వరకు దోషులందరినీ అరెస్టు చేయకుండా కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం - వరంగల్ జిల్లాల ఏరియా నాయకుడు జే.సీతారామయ్య అన్నారు. దేశంలో ప్రతీ రోజు 80 మంది మహిళలపై లైంగిక దాడి జరుగుతోందని, రోజులపూ ప్రతీ 20 నిమిషాలకు ఒక మహిళపై అత్యాచారం, హత్య జరుగుతున్నాయని, ఇది మహిళలకు దేశంలో పాలకులు ఎలాంటి రక్షణ కల్పిస్తున్నారో అద్దం పడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. సోమవారం రైటర్స్ బస్తీలో ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మౌమిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసినా బేగం, మోకాళ్ల రమేష్, రాసుద్దీన్, ఆలీముద్దీన్, సంజీవరావు, వి.సురేష్, హర్షా, రావూరి ఉపేందర్‌లు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 26 - ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే నెరవేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకు ఆ ఊసే ఎత్తడం లేదని, ఇది సరైన పద్ధతి కాదని మండి పడ్డారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ వృత్తిపరంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత, భత్యాలు లేక కుటుంబా లకు విద్యా, వైద్యం అందించలేక ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, వినయ్, బాచి, మురళీ పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చంద్రుగొండ, ఆగష్టు 26 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలోని అన్ని పంచాయతీల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు చేశారు. చిన్న పిల్లలకు కృష్ణుడి వేషధారణ వేయించి పండుగ జరుపుకున్నారు. సాయంత్రం సమయాల్లో ఆలయాల ముందు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 26 - ప్రభాతవార్త:







శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అష్టమి వేడుకలను కొత్తగూడెంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజలు తమ పిల్లలను చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించారు. వారికి ప్రత్యేకంగా ముస్తాబు చేసి మురిసిపోయారు. తమ ఇళ్లను అందంగా ముస్తాబు చేశారు. అదే విధంగా ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణుడు పుట్టిన రోజు కావడంతో ఇళ్లను పూలతో అలంకరించి మామిడి తోరణాలు కట్టి చిన్ని కృష్ణయ్య పాదాలను పెట్టి తమ ఇళ్లల్లోకి ఆహ్వానించుకున్నారు.

# నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

## -పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై డ్రైవ్

మధిర,ఆగస్టు26ప్రభాతవార్త

వాహనచట్టం నిబంధనలను ప్రతిఒక్క వాహనదారుడు పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు. సోమవారం మధిర పట్టణంలోని ఆర్‌వికాంప్లెక్స్ నుండి ప్రధానవీధిపై ట్రాఫిక్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల యజమానులు, వర్తకవ్యాపారవర్గాలు తమ తమ సముదాయాల ముందు వాహనాలను పార్కింగ్ చేయడం, దుకాణాలను తమ తమ ఆవరణ పరిధికి మించి ముందుకు ఏర్పాటుచేసుకుని వాహనాల రాకపోకలకు ఇబ్బందులను కలుగచేయడం



చేయరాదని సూచనలు చేసారు. మధిర పట్టణంలో రహదారులు ఆక్రమించి పలువురు వ్యాపారాలను నిర్వహించడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్న ఫిర్యాదులపై ముందస్తుగా సూచనలు చేయడం జరుగుతున్నదని ఆమె వెల్లడించారు. అలాగే వాహన చట్టం ప్రకారం లైసెన్స్ లేనివారికి మైనర్లకు వాహనాలను ఇవ్వడం వాటిని వారు ఉపయోగించి తిరగడం నేరంగా తెలిపారు. డ్రంక్అండ్‌డ్రైవ్ ను కూడా నిర్వహిస్తున్నామని మద్యం సేవించి వాహనాలను నడపితే చర్యలు తప్పవన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వడం వారు రోడ్లపై తిరగడం గుర్తిస్తే వాహనాలతో పాటు వాటి యజమానులు,సదరు మైనర్ల తల్లితండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల చట్టాన్ని పటిష్టంగా అమలుచేయనున్నామని, ప్రతిఒక్క ద్విచక్ర,ఇతర వాహనదారులు చట్టపరిధికి లోబడి వ్యవహరించాలని ఆమె కోరారు.




## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బోనకల్ ఆగస్టు 26, ప్రభాతవార్త :



మండలంలోని పలు దేవాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోనకల్, గార్లపాడు దేవాలయాల్లో ఈ వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు దేవాలయాలకు బారులు తీరారు. చిన్నారులు... కృష్ణుడు, గోపికల వేషధారణలో పలువురిని అలరించారు. చిన్నారులు, యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు నారాయణ మృతి

చింతకాని,ఆగస్టు 26, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకెన నారాయణ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. వారి మృతదేహానికి మండల కాంగ్రెష్ పార్టీ నాయకులు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం అని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కిసాన్ సెల్ అద్యక్షులు కొప్పుల గోవిందరావు, నేరడ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాల్‌రావు, మండల ఎస్సీ సెల్ అద్యక్షులు వనం చిన్నప్ప, మైనార్టీ నాయకులు అఫ్జల్, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్‌కె అబ్దుల్, మజీద్, పెరిక నందు, కొల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## 30న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### ఐఎన్‌టీయు జిల్లా గౌరవాధ్యక్షులు ఆవుల అశోక్ పిలుపు

చింతకాని,ఆగస్టు 26, ప్రభాతవార్త :



కజీబీవీ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న ఛలో హైదరా బాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండని ఐఎఫ్‌టీయు జిల్లా గౌరవాధ్యక్షులు ఆవుల అశోక్ సోమవారం పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతి శీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చింతెకాని కేజీబీవీ స్కూల్‌లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.... కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అందరిని పర్మినెంట్ చేయాలని, జీతాలు పెంచాలని, రిటైర్మెంట్ వయస్సు ను 65సంవత్సరాలు చేయాలని, రిటైర్ అయిన వారికి రూ. 5లక్షలు పరిహారం ఇవ్వాలని ఖాళీల సంఖ్య భర్తీ చేయాలని ఆయన తెలిపారు. అంతే కాకుండా పలు డిమాండ్ల పైన ఈనెల 30వ తేదీన హైదరాబాదులోని ఎస్పీడి కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పైన వాటి పరిష్కారం కోసం దృష్టి సారించాలని, లేని పక్షంలో ప్రజా ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. 15సంవత్సరాలుగా కేజీబీవీలో పనిచేసి 61సంవత్సరాలు నిండిన కారణంగా వందలాదిమంది వర్కర్స్‌ని ఏలాంటి రిటైర్మెంట్ బెనిపిట్స్ లేకుండా ఇంటికి పంపించారని, ఇది చాలా దుర్మార్గమైన విషయమని ఆయన అన్నారు. రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిపిట్స్ కింద రూ. 5లక్షలు ఇవ్వాలని, ఆ ఫోస్టుల వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండలన సాధన కోసం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ఛలో హైదరాబాద్‌కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, బాబు, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలి

### మంగళవారం కలెక్టరేట్ ధర్నాని జయప్రదం చేయండి...

### ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి

చింతకాని, ఆగస్టు 26, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ ఏలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు సోమవారం డిమాండ్ చేశారు. చింతకాని సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ. 2లక్షలు రుణమాఫీ కేవలం 50శాతం మాత్రమే పూర్తవగా ఖమ్మం జిల్లాలో 30శాతం మాత్రమే అమలైందన్నారు. జిల్లాలో 3,71,152మంది రైతులకు గాను 1,15,343మంది రైతులు మాత్రమే రుణమాఫీ నుంచి విముక్తులయ్యారని దీంతో మిగిలిన రైతులు తీవ్ర నిరాశ, ఆందోళనకు గురవుతున్నారన్నారు. రేషన్ కార్డు, పట్టాదారు పాసుబుక్, పీఎం కిసాన్ నిబంధనలు, రూ. 2లక్షలు పైబడి ఉన్న మొత్తం చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందనే నిబందనల వల్ల లక్షలాది మంది రైతులు రుణమాఫీకి దూరమవుతున్నారన్నారు. అర్హులైన ప్రతి రైతులకు రుణమాఫీ తప్పక చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా వ్యవసాయాధికారులకు ధరఖాస్తులు చేసుకుంటున్నా.. ఎప్పుడు రుణమాఫీ అవుతుందో స్పష్టత లేదన్నారు. రేషన్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, పీఎంకిసాన్ నిబంధనలు లాంటి షరతులు ఎత్తివేసి అందరికీ రుణమాఫీ అమలు చేయాలని, రూ. 2లక్షలు పైబడి ఉన్న రుణం మొత్తం చెల్లించాలనే నిబందనలు సడలించాలన్నారు. పహానీపై ఇచ్చిన పంట రుణాలు, చనిపోయిన రైతుల పంట రుణాలను కూడా బేషరతుగా రద్దు చేయాలన్నారు. నిర్దిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికీ రుణమాఫీ పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రైతు రుణమాఫీ షరుతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఉదయం 10గంటలకు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి రవీంద్రబాబు, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, కొత్తపల్లి రమేష్, వెంకటి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

### ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు

బోనకల్ ఆగస్టు 26, ప్రభాతవార్త :



షరతులు ఎత్తివేసి రూ. 2లక్షలు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో విలేఖరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, పీఎంకేస్ నిబంధనలు లాంటి షరతులను ఎత్తివేసి అందరికీ రుణమాఫీ తక్షణమే అమలు చేయాలన్నారు. రూ. లక్షలు పైన ఉన్న రుణం మొత్తాన్ని చెల్లించాలనే నిబందనను సమరించాలన్నారు. పహాణీ మీద ఇచ్చిన పంట రుణాలను చనిపోయిన రైతుల పంట రుణాలను కూడా భేషరతుగా రద్దు చేయాలని కోరారు. నిర్ధిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాకేందిక సమస్యను పరిష్కరించి అందరికీ రుణమాఫీ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అప్పులు పాలైన రైతులు, భూములను అమ్ముకున్నారని, అట్టి వారికి కూడా రుణమాఫీ చేయాలన్నారు. ఒక్కొక్క రైతుకు రూ. 4లక్షలు పైగా అప్పు ఉందని ఎటువంటి పంట రుణాలు అందలేదని, అట్టి రైతులు రూ. 2లక్షలు పైన ఉన్న అప్పును ఏలా తీర్చుతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2లక్షలు పైగా అప్పు ఉండి రుణమాఫీ కానీ వారి కోసం ప్రత్యేక యాప్ అంటూ రైతులను మభ్యపెట్టేందుకు మరో ప్రయత్నం అన్నారు. ఇప్పటికే రైతుల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని, ఈ యాఫ్ రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఈ డిమాండ్ల సాధనకై నేడు ఉదయం 10గంటలకు జరిగే ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున్న రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సీపీఐ నాయకులు బోళ్ళ ప్రసాదరావు, కొంగర భాస్కర్‌రావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులలో మధర్ తెరిసా జయంతి వేడుకలు

చింతకాని,ఆగస్టు 26, ప్రభాతవార్త :



మండల పరిధిలో ముదిగొండ్ గురుకులలో నోబుల్ శాంతి బహుమతి గ్రహిత, భారతరత్న, విశ్వమాత మిషనరీష్ ఆఫ్ చారిటీ వ్యవస్థాపకురాలు మదర్ తెరిసా జన్మదిన వేడుకలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది బి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... తన జీవితమును మానవ సేవకు అంకితం చేసిన ధన్యజీవి శాంతి సహనం ప్రేమకు ప్రతిరూపం అయినా మధర్ తెరిస్సా జయంతి వేడుకలు పాఠశాలలు జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. పాఠశాలలో విద్యార్థులు అందరూ కూడా మదర్‌తెరిస్సా లాంటి సేవగుణం కలిగిన పుణ్యాత్మురాలను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. కె నాగేశ్వరరావు, పిజికల్ డైరెక్టర్ శ్రీను, హెచ్ఎస్ నాగలక్ష్మి, సిబ్బంది కొండ్రు రామచంద్రు, రామచంద్ర, పెరిక కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ' హైడ్రా ' మాటేమిటి.?

## హైడ్రా చర్యల పట్ల హర్షం వ్యక్తం

**దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన ' హైడ్రా ' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసేట్స్ ) ఆధ్వర్యంలో అక్రమార్కుల చేతిలో ఉన్న వేలాది ఎకరాల విలువైన భూములను, కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ పరం చేయడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు కొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సందర్భంలో మారుమూల పల్లె గ్రామాలనుండి పట్టణాల వరకు కూడా వివిధ స్థాయిల్లో ఉన్న ఒక కేటగిరికి చెందిన రాజకీయ నాయకులు అక్రమంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నేడు రిజిస్ట్రేషన్ ల కోసం ఎగబడుతున్నారు. కొంతమంది ఈ పాటికే రిజి స్ట్రేషన్ ల పర్వం కూడా ముగించుకొని మరలా వాటిని మారుబేరం చేసుకుంటూ అనేక విక్రయాలు జరిపి కోట్ల రూపాయలకు పడగలేత్తారు. మరి ఏజెన్సీ ప్రాంతాలలో ఆక్రమణల సంగతిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా..? లేదా..? అంటూ స్థానికులు కొందరు చర్చించుకుంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన హైడ్రా కార్యక్రమంలో ఎటువంటి స్వార్థప్రయోజనాలు లేకుండా, పారదర్శకతతో



వ్యవహరిస్తున్నారని ఒక వైపు స్వాగతిస్తూనే మరొక వైపు మండలస్థాయిల్లో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గిరిజన గ్రామాలలో గిరిజన ప్రజల వ్యవసాయ సాగుభూములను సైతం అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించారని , హైదరాబాద్ వంటి నగరాలలో చట్టాలను అమలు చేస్తే సరికాదని, అట్టి చట్టాలను రాష్ట్ర మంతటా అమలుజరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాజకీయ స్వార్ధ ప్రయోజనాలతో సంబంధం లేకుండా ఆక్రమణలో ఉన్న ఎంతటి బడాబాబులకు చెందిన కట్టడాలనైనా నేలమట్టం చేయడం నిజంగా సాహసంతో కూడిన చర్యగా కొందరు భావిస్తున్నారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత పాలించిన పాలకులు కళ్ళుమూసుకున్నారా..? లేక భారీగా ముడుపులు పుచ్చుకున్నారో తెలియదుకానీ గత పదేళ్ళలో ఈ ఆక్రమణలు వారి దృష్టికి చేరకపోవడం, చేరినా చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని కొందరు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాలకే కాకుండా రాష్ట్రంలో ఉన్న వివిద జిల్లాలు, పట్టణాలు, మండలాలలో కూడా ఈవిధమైన ఆక్రమణలను తొలగించేలా ఈ ప్రభుత్వం చర్యలు చేట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కలక్టర్ లేదా ప్రత్యేకాధికారులను నియమించి మండలాలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నవారిపై తగు క్రమినల్ చర్యలు తీసుకోవాలని, కట్టడాలను పూర్తిగా నేలమట్టం చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**" చెరువులు,కుంటలు కబ్జా చేశారు. వాటిని వెంటనే తొలగించాలి " కారం శ్రీరాములు, ఆదివాసీ రాష్ట్ర మాజీ కన్వీనర్, జగ్గారం**

" హైదరాబాద్ లో హైడ్రా ద్వారా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిని తొలగిస్తున్నారు.సంతోషమే ఐనప్పటికీ మా దమ్మపేట మండలంలో ,ఇతర గిరిజన గ్రామాలలో చెరువులు,



కుంటలు ఆక్రమించుకొని చెరువుశిఖాలను నకిలీ నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు చెరువు శిఖం భూములను సర్వే జరిపించి చెరువులను ,కుంటలను కాపాడాలని కోరుతున్నాము. అలాగే గిరిజన గ్రామాలలో 1/70 చట్టంకు విరుద్దంగా గిరిజనేతరులకు అక్రమంగా పట్టాదారు పుస్తకాలు జరిగాయి. వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి. "

**నాళా చట్టాన్ని పటిష్ఠంగా అమలు జరపాలి. అక్రమకట్టడాలను కూల్చాలి ".....  పగడాల రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దమ్మపేట**



" వ్యవసాయ పట్టా భూములలో నాళా చట్టాన్ని పాటించకుండా నిబంధనలు తుంగలో త్రొక్కి వ్యాపారాలు చేస్తున్నారు. నాళా చట్టాన్ని పటిష్టంగా అమలు జరపాలి. వ్యాపార స్థలాలకు ప్రస్తుత కాలంలో వ్యవసాయ పట్టాలు ఉండటం చేత వాటికి రైతుబంధు కూడా యధావిదిగా అమలు జరుగుతోంది. అధికారులు విచారణ చేపట్టి తగు భూములను పరిశీలించి నాళా చట్టాన్ని అమలు చేయాలి. చెరువు శిఖాలను అక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చాలి. "

# మధిరకు స్వాగతం పలుకుతున్న 'చెత్తకుప్పలు'





**-వార్డుల్లో కుప్పలుగా పేరుకుపోతున్న చెత్త**

**-అస్థవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యం**

**- కౌన్సిలర్ల ఫిర్యాదులకూ కరువైన స్పందన**

**మధిర, ప్రభాతవార్త**

తెలంగాణ తొలిగుమ్మంగా ఆంధ్రరాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోకి సరిహద్దు పట్టణ ప్రాంతంగా ఉన్న మధిర మున్సిపాలిటీలోకి వస్తున్న వారికి చెత్తకుప్పల దుర్భరపరిస్థితి దుర్గంధ వాసనలు స్వాగతం పలుకుతుండడం నిత్యకృత్యంగా మారింది. గత ప్రభుత్వ కాలంలో డంపింగ్‌యార్డ్ పేరుతో నిర్మాణాలకు చెప్పపోసేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి రూ.లక్షలతో చర్యలు చేపట్టినప్పటికీ ఏళ్ళుతరబడి కొనసాగుతున్న ఈదుర్గంధభరిత పరిస్థితి పట్టణాన్ని వీడకపోవడం ఈప్రాంత ప్రజలు భరిస్తున్న తీవ్రమైన సమస్యగా కొనసాగుతోంది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న పరిస్థితిలో ఒకవైపు ప్రభుత్వం పటిష్ఠమైన పర్యావరణం పారిశుద్ధ్యంపై చర్యలను వేగవంతం చేయాలని,గ్రామాలలో పట్టణ ప్రాంతాలలో వైద్యవిభాగంతో సమన్వయంతో అడుగులు వేయాలని ప్రజలను అనారోగ్యాల పాలుకాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇస్తున్న ఆదేశాలు ఆదిలోనే హంసపాదులా మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతుండడం గమనార్హం. పట్టణానికి సరిహద్దు ప్రాంతంగా ఉన్న మడుపల్లి, మధిరపట్టణశివారు రాయపట్నంబ్రిడ్జి ప్రాంతాలలలో చెత్తకుప్పలు,దుర్గందపు వాసనలను వెదజల్లుతుండడం, చెత్త రోడ్లపై పారపోస్తుండడం జరుగుతోంది. పట్టణంలోని వార్డుల్లో ప్రత్యేకించి 1టౌన్ పరిధిలో చెత్తకుప్పలు డ్రైనేజీ కాలువలు తీసే పరిస్థితులు నామమాత్రంగా మారాయి. ఇదే పరిస్థితి అన్నివార్డుల్లో కొనసాగుతుండడం గుర్తించాల్సిన అంశం. కొన్ని ప్రాంతాలలో రహదారులపైనే మురుగునీరు ప్రవహిస్తుండగా, ఈపరిస్థితి స్టేషన్‌రోడ్‌లోని ప్రధానరహదారిపై కూడా కొనసాగుతుండడం ఎప్పటినుండో కొనసాగుతూనే ఉంది. పట్టణంలో నెలకొన్న పరిస్థితులపై వార్డులకు బాద్యతవహిస్తున్న కౌన్సిలర్‌లు, పాలకమండలి కౌన్సిల్ సమావేశాలలో ఈఅంశంపై గొంతెత్తి మాట్లాడినా స్పందించాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం వారి బాద్యతారాహిత్యాన్ని వెల్లడిస్తుంది. సానిటేషన్ పర్యవేక్షణను నిర్వహించే బాద్యులు కూడా కనీసం కౌన్సిలర్ల ఫోన్‌లను కూడా ఎత్తే పరిస్థితి లేకపోవడం మున్సిపాలిటీలో పరిస్థితి ఎలా తయారైందో చెప్పకనే చెపుతుంది. కౌన్సిలర్‌ల ఫోన్‌లు ఎత్తలేని పరిస్థితిలో మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తుంటే సామాన్యులు చేసే ఫిర్యాదులకు ఏమేరకు స్పందన ఉంటుందో అంచనావేయవచ్చు. ప్రస్తుతం కొనసాగుతున్న సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఇప్పటివరకు మున్సిపల్‌శాఖ వైద్యశాఖతో సమన్వయం పరిచి వార్డులలలో జ్వరాల సర్వేను, ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు కాని చేపట్టకపోవడం ప్రజారోగ్యంపై మున్సిపాలిటీ వ్యవహరిస్తున్న తీరును వెల్లడిస్తుంది. మున్సిపాలిటీలో విధులను నిర్వహించాల్సిన యంత్రాంగం, పర్యవేక్షించాల్సిన అధికారులు చుట్టపుచూపువలె ఉద్యోగాలు చేస్తూ పాలకవర్గాన్ని అబాసుపాలు చేసే విధంగా వ్యవహరిస్తూ స్వచ్ఛమధిరను చెత్త మధిరగా మార్చేవిధంగా చేస్తున్న నిర్లక్ష్యపు విధి నిర్వహణలపై కౌన్సిలర్‌లు, అన్నివర్గాల ప్రజలు తీవ్రవిమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని, తక్షణమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిని తొలగించి కొత్తవారికి బాద్యతలను అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు. మధిర మున్సిపాలిటీని అభివృద్దిపథంలో తీసుకువెళ్ళేందుకు మధిర శాసనసభ్యులు, డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టిసారించిన నేపధ్యంలో బాద్యతారాహిత్యమైన అధికారులు,యంత్రాంగపు విధినిర్వహణ స్థితి ఇందుకు ప్రతిబంధకంగా మారే పరిస్థితి ఉందని పలువురు పేర్కొనడం గమనార్హం.

# హైడ్రా వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకురావాలి

**- హైడ్రాను వెనగక్కి తీసుకోవాల్సి వస్తే సీఎం రాజీనామా చేయాలి**

**- సేవ్ కొత్తగూడెం - సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**



హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకురావడంతో పాటు భద్రాద్రి జిల్లాకు కూడా కావాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీ నర్ జలాల్ అన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో... "నువ్వు రావాలయ్యా... నువ్వు కావాల య్యా..." అనే పేరుతో హైడ్రాను కోరు కునే వారితో కొత్తగూడెం పట్టణ కేం ద్రంలో ఒక కార్యక్రమం నిర్వహి ంచబడుతుందని, త్వరలో ప్రకటిస్తామని, దానికి వచ్చేవారు మాత్రమే కేవలం మెసేజ్ ద్వారా మాత్రమే అందరికీ టైం డేట్ తెలియజేస్తామని, వారు మాత్రమే ఇందులో జాయిన్ కావాలని ఆయన కోరారు. హైడ్రా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని, హైడ్రా మీద రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి నమ్మకం లేదని, పూర్తి నమ్మకం, విశ్వాసాన్ని కల్పించేలా ప్రభుత్వమే ఆ పనిని చేతుల్లో చూపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో హైడ్రాను వెనక్కి తీసుకోకూడదని, తీసుకోవాల్సి వస్తే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని అన్నారు. హైడ్రా తీసుకొచ్చి చెరువులు, కుంటలు ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణ కోసం భవిష్యత్ తరాల కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఒక వినూత్న ప్రయత్నం హర్షణీయమని, హైడ్రా కేవలం ప్రతిపక్ష నాయకులు, కక్ష సాధింపు చర్యలకే కాకుండా తమ సొంత పార్టీలో కూడా ఆక్రమణ దారులు ఉంటే కూల్చివేస్తామని, అలా కూల్చివేసి ప్రజలకు మంచి సందేశం పంపాలని కోరుతున్నా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నీతి నిజాయితీతో నిబద్ధతగా ఈ కార్యక్రమం కొనసాగించినంత కాలం రాజకీయాలకు అతీతంగా సంపూర్ణ మద్దతుగా ఉంటామని, రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను తీసుకొచ్చి రంగనాథ్ ఆఫీసర్ లాంటి నికార్సైన ఆఫీసర్లను ఆ శాఖకు చేర్చి ఎలాంటి ఒత్తిడీలు లేకుండా ఆ సంస్థ పనిచేసేలా ప్రభుత్వం చట్టం చేయాలని కోరుతున్నామన్నారు. ఆక్రమణదారులు కోర్టులకు వెళ్లినా కోర్టులు సైతం అలాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరుతున్నామన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు

- అలరించిన చిన్ని కృష్ణయ్యలు, గోపికలు







**కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**
శ్రీకృష్ణుడు... దేవకి వసుదేవులకు 8వ సంతనంగా.. శ్రావణమాసంలో కృష్ణపక్షంలో అష్టమి తిథి రోజున జన్మించాడు. తన చెల్లెలు దేవకి కడుపున పుట్టిన బిడ్డ వల్ల తనకు ప్రాణహాని ఉంటుందని తెలిసిన కంసుడు ముందు జాగ్రత్తగా తన చెల్లెలు దేవకిని చెరసాలలో బందించి పుట్టిన ఒక్కో బిడ్డను పుట్టిన వెంటనే హతమారుస్తూ ఉంటాడు. అలా ఏడుగురు తర్వాత శ్రీకృష్ణుడు కూడా కంసుని చెరసాలలోనే జన్మించాడు. చాంద్రమాన పంచాంగం ప్రకారం శ్రావణ బహుళ అష్టమి తిథి రోజు రోహిణి నక్షత్రం కొద్ది సేపు చంద్రాయుక్తమై ఉంటుంది... ఈ అంశాన్ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి.

"చేత వెన్న ముద్ద... చెంగల్వపూ దండ...బంగారు మొలతాడు పట్టుదట్టి... సందె తావీదులు సరిమువ్వ గజ్జెలు... చిన్ని కృష్ణ నిన్ను చేరికొలుతు..." కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళ, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెట్టారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహానికి పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. ఇలా కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని ఊట్ల పండుగ లేదా ఊట్ల తిరునాళ్ళ అని పిలుస్తారు. భక్తిశ్రద్దలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం అంటూ పురాణాలు చెప్తున్నాయి. తమ పిల్లలకు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో అలంకరించి వేడుకలను జరుపుకున్నారు. చిన్ని కృష్ణయ్యలను ముస్తాబు చేసి తమ ఇళ్లకు ఆహ్వానించుకున్నారు. ఎక్కువగా యాదవ కులస్తులు కృష్ణుడిని కులదైవంగా కొలుస్తారు. దీంతో ఎక్కువగా గ్రామాల్లో ఉట్ల వేడుకలు ఘనంగా జరిగాయి.

# ప్రోత్సాహకం లేక.. పొట్టగడవక..





-కులవృత్తిని వదిలేస్తున్న రజకులు

-రజకులను వేధిస్తున్న బొగ్గుల కొరత

-ప్రభుత్వం ప్రోత్సహించాలంటున్న ఆ సంఘ పెద్దలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహకం దొరకక కాలానుగుణంగా మారుతున్న పలు మార్పుల వల్ల రజకులు తమ కులవృత్తిని వదిలి వేరే పనులు, వలసలు వెళ్ళాల్సి వస్తుంది. దుమ్ముగూడెంలోని ఎంతోమంది జనాభాతో నిత్యం కళకళలాడే రజక వీధి నేడు ఆ వీధిలో జనాభా లేక ఉన్న జనాభాకు సరైన కులవృత్తి పనులు లేక ఆ వీధి వెలవెలబోతుంది. ఎన్నో వ్యయ ప్రయాసలు పడి గోదావరి నది వద్ద బట్టలు శుభ్రపరిచి ఇంటికి తీసుకొస్తున్న రజకులకు బట్టలు ఇస్త్రీ చేసేందుకు బొగ్గుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. గతంలో ఏజెన్సీ గ్రామాల నుంచి బొగ్గులు సులభతరంగా దొరికేవి. కానీ నేడు బొగ్గులు దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాతలు, తండ్రుల కాలం నుంచి కులవృత్తిని సాగిస్తున్న రజకులు నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఏ ఇంట్లో అయినా పెండ్లి, పేరంటాలు, చావులు, దినాలు జరిగినా, రజకులదే కీలక పాత్రగా ఉండేది. కుల వృత్తి పనులు దొరకక వలసలు వెళ్ళాల్సి వస్తుందని, వేరే పనులను వెతుకోవాల్సి వస్తుందని ఆ సంఘ పెద్దలు వాపోతున్నారు. ప్రభుత్వం రజకుల కోసం కరెంటు మీటర్లు అమర్చి ఉచిత విద్యుత్ సరఫరాచేసినా బట్టలు ఇస్త్రీ చేసేందుకు కరెంటు ఇస్త్రీ పెట్టేలు కొనుగోలు చేయలేక పలువురు రజకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పరంగా రజకులకు చేయూత అందిస్తే ఆర్థికంగా లబ్ధి పొంది తమ కుటుంబ పోషణ జరుపుకుంటామని పలువురు రజకులు అభిప్రాయ పడుతున్నారు. దుమ్ముగూడెంలో గతంలో సుమారు 100 కుటంబాలకు పైగా ఉన్నా రజక కుటుంబాలు ఉండగా కాలక్రమేణా తగ్గుతూ వస్తుంది. దుమ్ముగూడెంలో సరైన కులవృత్తి పనులు దొరకక లక్ష్మీనగరం తదితర గ్రామాలకు వెళ్ళి వృత్తి పనులు చేసుకోవాల్సి వస్తుందని, ఆ గ్రామాల్లో కూడా ల్యాండ్రీ షాపులు నిర్వహించేందుకు సరైన సౌకర్యం, స్థలం లేక మురికి కాలువల పక్కనే ల్యాండ్రీ షాపులు నిర్వహించాల్సి న పరిస్థితి ఏర్పడిందని,



పలువురు రజకులు మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభివృద్ధి కోసం ఇండ్ల స్థలాలతో పాటు లాండ్రీ షాపు నిర్వహణకు స్థలాన్ని కేటాయించాల్సి ందిగా వారు కోరుతున్నారు. చాలా మంది కులవృత్తిని వదిలేసి పలు దుకాణాల్లోను, ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. ఇలాగే కొనసాగితే రజకుల ద్వారా పలు పనులు చేయించుకుని లబ్ధి పొందుతున్న ప్రజలకు రజకులు చేసే పనులు చేయించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని పలు కులవృత్తులదారులు కోరుకుంటున్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## ఆర్‌డిఐఓ, ప్రియదర్శిని మధ్య అవగాహన ఒప్పందం

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త:**
ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల ఖమ్మంలో ఆర్‌డిఐఓ సంస్థల మధ్య అవగాహన ఒప్పంద మార్పిడి జరిగిందని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఈ ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశం ఆవిష్కరణ, పరిశోధనా నైపుణ్యం విద్యాపరమైన వృద్ధిని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుందని విద్యార్థులు అద్యాపకులకు ప్రభావవంతమైన ప్రాజెక్ట్‌లు,పరిశ్రమ సహకారాల్లో నిమగ్నమయ్యే అవకాశాలను సృష్టించడమని తెలిపారు. సంస్థ ప్రతినిధి నామా కార్తీక్ మాట్లాడుతూ కళాశాల, విద్యార్థులు ఉపాధ్యాయులు పరస్పర ఆసక్తి ఉన్న రంగాల్లో వివిధ అవగాహన ఒప్పందాలలో పేర్కొన్న నిబంధనలు షరతులకు అనుగుణంగా విద్యాపరమైన సహకారం అవసరం అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నటువంటి పార్టీలు ఎలా కలిసి పనిచేస్తాయో స్పష్టంగా నిర్వచిస్తుందని ప్రతి ఒక్కరి అంచనాలు, బాధ్యతలను నిర్దేశిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఐఓ సంస్థ సభ్యులు, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త:**



ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వంకాయలపాటి రామారావు, అకడమిక్ డైరెక్టర్ మామిడాల శివకుమార్, ఫిజికల్ డైరెక్టర్ విల్సన్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో శ్రీకృష్ణాష్టమి సంబరాలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త:**



స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు సంబరంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు రాధా గోపికల వేషదారణలతో కోలాటం నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. బృందా వనంలో శ్రీకృష్ణుడు పిల్లనగ్రోవి వాయించుతూ గోపికల చుట్టూ ఉత్సాహంగా తిరిగే సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుని బోధనలు సమాజాన్ని సమూలంగా మార్చే విధంగా ఉన్నాయన్నారు. దుష్టశిక్షణ శిష్టరక్షణ కోసం శ్రీకృష్ణుని లీలలు దోహదపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్‌కు గురైన మహిళ మృతి

### - అపస్మారక స్థితిలో మృతురాలి భర్త

పినపాక, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన కొమరం సమ్మక్క సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కిరాణా షాపు నడుపుతున్న కొమరం సర్వేశ్వరరావు సోమవారం ఉదయం దుకాణంలో సరుకులు సర్దుతున్న సమయంలో ప్రమాదశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు అతన్ని రక్షించగా అదే సమయంలో విద్యుత్ ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగకు భార్య కొమరం సమ్మయ్య ప్రమాదశాత్తు తగలగా స్పృహ తప్పి పడిపోయింది. గమనించిన స్థానికులు వెంటనే ప్రైవేట్ వాహనంలో మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి షాక్ గురైన భార్యాభర్తలను తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు జరిపిన వైద్యులు అప్పటికే సమ్మక్క మృతి చెందినట్లు తెలిపారు. మరొకరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మృతురాలికి 5 సంవత్సరాల బాబు, 4 సంవత్సరాల పాప ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఇ బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమ్మక్క మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### - కన్నుల పండువగా ఉట్టికొట్టే కార్యక్రమం

పినపాక, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ఇ బయ్యారం గ్రామంలో గల శ్రీ కృష్ణుడి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. చిన్ని కృష్ణయ్యకు ప్రీతిపాత్రమైన పాలు, నెయ్యి, వెన్న నేవేద్యంలో సమర్పించారు. గ్రామాల్లో తల్లిదండ్రులు పిల్లలకు కృష్ణుడు, గోపిక వేషాలు వేసి మురిసిపోయారు. కృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడనడరు. అదే విధంగా గోపాలరావు పేట గ్రామంలో కురుమా గొల్లల ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడు జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి కావడంతో గ్రామంలోని యాదవులు గ్రామ ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## రోడ్లపైనే లారీలు

### - ప్రజల అవస్థలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :



మణుగూరు పట్టణంలో రోడ్లపైనే లారీలు నిలిపివేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలుపడు తున్నారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ప్పటికీ లారీఓనర్లు, అసోసియేషన్ల నాయకులు కనీసం పట్టించు కోవట్లేదు. నడిరోడ్డుపైనే లారీలను నిలిపివేయడంతో ప్రయాణికులు, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్‌శాఖ అధికారులు రోడ్లపై లారీలను నిలపకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### -మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :



ప్రజలందరూ సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని అశోక్‌నగర్, తోగ్గూడెం గ్రామాల్లో నిర్వహించిన హెల్త్‌క్యాంపుల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటివద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. జ్వరం వస్తే వెంటనే ఆస్పత్రికి రావాలని, ప్రజలందరూ తమ ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. తొలుత హెల్త్‌క్యాంపుల్లో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హెచ్ఈవో గొంది వెంకటేశ్వర్లు, హెచ్‌వీ జానకీ, వైద్యసిబ్బంది ఉమేష్, వెంకటలక్ష్మి, విజయలలిత, అనసూర్య, పార్వతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గీతాశ్లోకాల పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :



మణుగూరు పట్టణంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం హార్ట్‌ఫుల్‌నెస్, శ్రీరామచంద్రమిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గీతాశ్లోకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్, గీతాప్రచారసమితి అధ్యక్షులు నెట్టం రాధాకృష్ణ, పితాని రామసత్యనారాయణ, బాలకృష్ణ, సంధ్యారాణి, భాస్కర్, విద్యారాణి, కనకలక్ష్మి, శ్రీలక్ష్మి, రవీందర్, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఫీవర్ సర్వే చేపట్టిన వైద్యసిబ్బంది

అశ్వాపురం,ఆగస్టు26,ప్రభాతవార్త.

మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆదేశాలమేరకు ఆదివారం సీనియర్ ఎఎన్ఎం లలితకుమారి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది మొండికుంటలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన సెంటర్లలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి మలేరియా టైఫాయిడ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న రోగులకు మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రోగులకు వివరించారు.పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని,డ్రైనేజీలో మురికినీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు.నీటితొట్లలో వృధాగా వున్న నీటిని తొలగించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు నాగమణి,దేవి ఆశావర్కర్లు అన్నపూర్ణ కృష్ణవేణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ముకుందా...ముకుందా...

### మణుగూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :



మణుగూరు మండలంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రామానుజవరం గ్రామం నందు శ్రీవేణుగోపాలస్వామిఆలయం, మణుగూరు శ్రీవేణుగోపాలస్వామి ఆలయాల్లో భక్తులు శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద అత్యంత ఉత్సాహంగా యువత ఉట్టికొట్టారు. మణుగూరు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, కమిటీ సభ్యులు కందిమల్ల రామయ్య, లక్కినేని నర్సయ్య, యలమాటి పూర్ణ, కొండేటి గురుమూర్తి, కూచిపూడి బాబు, పోట్ల రామయ్య, కందుల వెంకటేశ్వర్లు, నెల్లూరి నర్సింహారావు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా పూర్వవిద్యార్థులు

అశ్వాపురం,ఆగస్టు26,ప్రభాతవార్త.



అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేసిన కోపూరు రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు.మృతుడు నిరుపేద కావడంతో,అదే పాఠశాలలో 10వ తరగతి చదివిన 1985-86 బ్యాచ్ పూర్వవిద్యార్థులు మృతుని 11వ రోజు జరిగే ఉత్తర క్రియలకు ఆర్థికసాయం చేయాలనే సంకల్పంతో నంబూరి వెంకటేశ్వరరావు నలగట్ల సత్యప్రకాష్(మణుగూరు ప్రభుత్వ కాలేజ్ ప్రిన్స్‌పాల్)వారి మిత్రులకు విషయం తెలియజేసి 11వేల రూపాయలు సేకరించి ఆదివారం మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.భవిష్యత్తులో మృతుని కుటుంబానికి చేదోడు వాదోడుగా వుంటామని హామీ ఇచ్చారు.

## అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

అశ్వాపురం,ఆగస్టు26,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని చవిటిగూడెం అభయాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులను ఆదివారం గ్రామపెద్దలు మరియు ప్రజల సమక్షంలో ఎన్నుకున్నారు.అధ్యక్ష,కార్యదర్శులుగా తాడబోయిన వెంకటేశ్వర్లు నూకల లింగయ్య,ఉపాధ్యక్షుడిగా బూతం వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శులుగా వలబోజు మురళీకృష్ణ కొర్లకుంట శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులుగా నక్కనబోయిన పాపారావు,గాదె కేశవరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీసభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్దికి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## వరకట్న వేధింపుల కేసులో భర్తను అరెస్టు చేసిన పోలీసులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :

మణుగూరులో భార్య ఫిర్యాదు మేరకు భర్తపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఈ కేసులో భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. మణుగూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మణుగూరు పట్టణంకు చెందిన డాక్టర్ సంఘమిత్ర తన భర్త డాక్టర్ రమాకాంత్‌పై ఈ నెల 14న వరకట్న వేధింపులపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో సోమవారం డాక్టర్ రమాకాంత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు మణుగూరు ఎస్సై రంజిత్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మధిరరూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:



మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామానికి చెందిన ముగ్గురు బాధితులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేకమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆర్థికంగా వెసులుబాటును కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాల రామారావు, చిలివేరు బుచ్చిరామయ్య, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కోలా శంకర్రావ్, కోలా కృష్ణమూర్తి, కొట్టే గోపాలకృష్ణ, చిలివేరు శాంతయ్య పాల్గొన్నారు.

## శ్రీనిధి కళాశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మధిరరూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:



మధిరలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అనిల్‌కుమార్‌నెహ్రూ మాట్లాడుతూ ఉత్తరభారతదేశంలో దీన్ని దహిహాండీ అని పలుస్తారని, ఇంటింటికి వెళ్లి మట్టికుండలో పెరుగు, పాలు సేకరించి



దాన్ని ఉట్టిలో పెట్టి ఆతర్వాత పొడవైన తాడుతో కట్టి కిందకు, పైకి లాగుతూ ఉంటే ఆఉట్టిని పగులగొట్టడానికి వేరొకరు ప్రయత్నం చేస్తుంటారని తెలిపారు. ఈ సంబరం అందరిలోనూ ఆనందాన్ని నింపుతుందని పెద్దలు భావిస్తుంటారని తెలిపారు. అనంతరం శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, డిగ్రీ కళాశాల ఏవో సాంబ, వైస్‌ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వనంవారి కృష్ణాపురంలో బోనమెత్తిన మహిళలు

ముదిగొండ ఆగస్టు 26, ప్రభాతవార్త :

ముదిగొండ మండలం వనంవారి కృష్ణాపురంలో బోనమెత్తిన మహిళలు సందడి చేసి పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్తులు బోనాల పండగను ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, మాజీ ఎంపిటీసీ వెంకటయ్య, కర్లపుడి దాయాదు, చాగంటి శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## అంగరంగవైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

చింతకాని ప్రభాతవార్త



చింతకాని మండల పరిధిలో నేరడ గ్రామంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యాదవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కట్టి దాన్ని పగుల గొడుతూ పరవశించి పోయారు. అంతేకాకుండా పొడవాటి స్థంబం ఏర్పాటు చేసి దాని చుట్టూతా



బంకమన్ను పేర్చి స్థంబ ఎక్కే కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో ఏండ్ల నుండి వస్తున్న ఆనవాయితి ప్రకారం ఈ పండుగను ప్రశాంత వాత వారణంలో నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని యాదవ కమిటీ సంతోషం వ్యక్తం చేసింది. అనంతరం గ్రామంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాటిరాల మహేష్(బాబీ),వేణు, వెంకట్రావు, కంచం శివకృష్ణ,చెవుల తిరుపతిరావు, బి.రాజు, కే. నాగేశ్వర్‌రావు, చెవుల ఉపేందర్‌రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురంలో దొంగతనం కేసు నమోదు

ముదిగొండ ఆగస్టు 26, ప్రభాతవార్త :

తన కూతురు వివాహం సందర్భంగా కొనుగోలు చేసి ఇంటిముందు కట్టేసి ఉన్న మేకపోతు, గొర్రెపొట్టేళ్లను రాత్రివేళ దొంగలు దొంగిలించిన సంఘటనపై సోమవారం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని బాణాపురం గ్రామానికి చెందిన వత్సవాయి దేవేందర్ రు.80 వేలు ఖర్చుపెట్టి ఒక మేకపోతు, రెండు గొర్రెపొట్టేళ్ల ను కొనుగొలు చేయడం జరిగింది. త్వరలో తన కూతురు వివాహాన్ని దృష్టిలో పెట్టుకొని వీటిని వినియోగించాల్సిన తరుణంలో వీటిని దొంగలు దోచుకువెళ్లడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముదిగొండ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

సారపాక, ప్రభాతవార్త :




సారపాక బ్రిలియంట్ విద్యాంస్థలలో కిడ్స్ ప్లే స్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులు కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని బ్రిలియంట్ ఉపాధ్యాయులు ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు రాదాకృష్ణుల వేషదారణలతో చూపరులను ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల అదినేత బీఎన్ఆర్ అమ్మవారికి పూలమాలలు వేసి అనంతరం సాంప్రదాయ బద్ధంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజంలో నేటి కాలంలో విద్యార్థుల్లో దైవత్వాన్ని నింపడం, మన యొక్క బాధ్యత, మన దేశ సంప్రదాయాలను పిల్లలకు గుర్తు చేసేందుకు ఇలాంటికార్యక్రమాలు వారిలో ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరిపై ఒకరు పోటీతో ఉట్టి కొట్టి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## పిడిఎస్‌యు నేత ముత్యం మరణం తీరని నష్టం

ఇల్లెందు, ఆగస్టు 26,పభాతవార్త్:



పిడిఎస్‌యు ఉమ్మడి రాష్ట్ర మాజీ నాయకులు, రచయిత డాక్టర్ ముత్యం ఈ నెల 20వ తేదిన చనిపోయారని, ఆయన మరణం విప్లవ ఉద్యమానికి తీరని నష్టమని ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముత్యం చిత్రపటానాకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ముత్యం 80వ దశకంలో ప్రగతిశీల రాజకీయాలకు ఆకర్షితుడై పిడిఎస్‌యులో క్రియశీలక పాత్ర పోషించాడని కొనియాడారు. ఉస్మానియి యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికై విద్యార్థుల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడాడని గుర్తు చేశారు. ప్రజల విముక్తి కోసం నిరంతరం పనిచేసిన ముత్యం ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఏ.మహేందర్, సాయి, లక్ష్మణ్, పెద్దబోయిన వెంకటేష్ తదితరులన్నారు.

## హైడ్రాను గ్రామాలకు విస్తరించాలి : ముద్రగడ వంశీ

ఇల్లెందు, ఆగస్టు 26,పభాతవార్త్:



హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలు, నాళాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన భవనాలను కూల్చివేస్తున్న హైడ్రా పనులను పట్టణాలు, గ్రామాలు, జిల్లా కేంద్రాలకు విస్తరించాలని టిడిపి ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోవమారం టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా అక్రమాలకు పాల్పడిన వారి నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

## డిజెలకు అనుమతి లేదు: డిఎస్‌పి చంద్రబాను

ఇల్లెందు, ఆగస్టు 26,పభాతవార్త్:

గణేష్ పూజల్లో, దసరా దేవి నవరాత్రి వేడుకల్లో డిజెలకు అనుమతి లేదని డిఎస్‌పి చంద్రబాను తెలిపారు. సోమవారం డిజె నిర్వాహకులతో ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డిజె నిర్వాహణలకి ఎటువంటి అనుమతి లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిజె నిర్వాహకులతోపాటు ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు ఉన్నారు.



# నిందితులను కఠినంగా శిక్షించాలి

**దమ్మపేట, ఆగష్టు 26 ప్రభాతవార్త:**
కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిని అత్యాచారం, హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రేపిస్టుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకురాలు ఎం జ్యోతి మాట్లాడుతూ ఎన్నో కఠినమైన చట్టాలు తీసుకొచ్చినప్పటికి మహిళలు చిన్న పిల్లలు నడివయస్కులు అనేటటువంటి తేడా లేకుండా ఘోరమైన పద్ధతిలో అత్యాచారాలు, హత్యలు నిత్యం జరుగుతున్నాయన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా నేరస్థులని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు రామలక్ష్మి, వెంకటమ్మ, జయ, సుజాత, అనసూయ, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, పిట్టల అర్జునరావు, కొప్పుల శ్రీను తదితరులు



పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలు

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
కార్మిక చట్టాలను అనేక యాజమాన్యాలు ఉల్లంఘిస్తున్నాయని ఏ రంగంలోనూ కనీస వేతనాలు అమలు చేయడం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి పేర్కొన్నారు. మండలంలోని మందలపల్లి సిఐటియు కార్యాలయంలో మద్యాహ్నభోజన కార్మిక సంఘ జరిగిన మండల స్థాయి శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలని ఈ చట్టాలు కార్మికులకు కొంత ఉపశమనం కలిగిస్తున్నాయని అన్నారు. వీటిని పూర్తిగా మార్చి యాజమాన్య వర్గాల ముందు కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి 44 కార్మిక చట్టాలను సవరించి లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. ఐక్యంగా ఉద్యమించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జి పద్మ, పిట్టల అర్జున్, ఈశ్వరమ్మ, చాపా కుమారి,




సుజాతత, సత్యవతి, కొప్పుల శ్రీను, శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై మంత్రుల ప్రకటనలతో గందరగోళం

## 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**కారేపల్లి, ఆగష్టు 26,, ప్రభాతవార్త :**
రైతు రుణమాఫీ పై రాష్ట్ర మంత్రులు రోజుకో ప్రకటనలతో రైతులలో గందరగోళం పుట్టిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం కారేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావులు సోమవారం విమర్శించారు. కారేపల్లిలో విలేఖరులతో మాట్లాడుతూ.... రూ. 2లక్షలు మాఫీని ఆగస్టు 15లోపు పూర్తి చేస్తానని వాగ్దానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు 40శాతం మాత్రమే పూర్తి చేయగలిగారన్నారు. ఇచ్చిన హామీలకు కొర్రిలుపెడుతూ, కాలయాపన చేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ కోసం పంటల పెట్టుబడికి ఇచ్చే రైతు భరోసా ఖరీఫ్ సగం అయినా ఇవ్వకపోవటం ప్రభ/త్వ వైఫల్యమేనన్నారు. పట్టాదారు పాస్ బుక్‌తో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని రూ. 2లక్షలపైన ఉన్న అప్పును సైతం షరతులు లేకుండా అమలు చేయాలన్నారు. రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో నెం. 567ను సవరించాలని డిమా ండ్ చేశారు. రుణమాఫీకి తుది గడువు ప్రకటించి రైతు లకు బ్యాంకులో ఉన్న రుణాలు మాఫీ చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, రైతు సంఘం నాయకులు దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, వల్లబినేని మురళి, పండగ కొండయ్య, బజెడ్ల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



# 80క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**కారేపల్లి, ఆగష్టు 26, ప్రభాతవార్త :**



సింగరేణి మండలం గుంపెళ్ళ గూడెం గ్రామ పంచాయితీ పాత చిన్నంగర గడ్డ వద్ద సోమ వారం సాయం కాలం ఒక ఇంట్లో నిల్ల ఉంచిన బియ్యాన్ని టాస్కపోర్స్ కారేపల్లి లోకల్ పోలీస్ ఆధ్వ ర్యంలో 160బస్తాల బియ్యాన్ని టాస్కఫోర్స్ కారేపల్లి లోకల్ పోలీస్ ఆధ్వర్యంలో 160బస్తాల బియ్యాన్ని సుమారు 80క్వింటాల పీడీఎప్ పెట్టుకొని సీజ్ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసి రేషన్ బియ్యాఇన్న సమీప గ్రామాల్లో తక్కువ ధరకు సేకరించి ఒకచోట నిల్వ ఉంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా దీనికి సంబంధించి బత్తుల సంతోష్, ఆవుల సంపత్, బత్తుల రాజు, బత్తుల నవీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి పోలీసులు తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కారేపల్లి, ఆగష్టు 26, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామంలో సోమవారం వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ ఆదేశాల మేరకు మంజూరైన సీఎం ఆర్ఎస్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కర్నాటి తిరుపతమ్మ, సాయిని రాంబాబు, ఆళ్ళ శ్రీనివాస్‌రావులకు రూ. 73,000లు విలువ గల సీఎం రిలీఫన ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్ళి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గమిడి నర్సింహారావు, వడ్డే అనంతరామయ్య అందజేశారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




# దమ్మపేటలో కృష్ణాష్టమి వేడుకలు

**దమ్మపేట, ఆగష్టు 26 ప్రభాతవార్త:**



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో పలు వీధులలో, పలు గ్రామాల్లో యువత ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కన్నులపండువగా జరిపారు. రంగు కాగితాలు, మామిడి తోరణాలతో అలంకరించగా ఉట్టికొట్టేందుకు యువత ఉత్సాహం చూపారు. అదే విధంగా పలు పాఠశాలలో శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. ఉట్టి కొట్టిన వారికి ఆయా సంఘాల బాధ్యులు బహుమతులు అందజేశారు.

## నేడు మండలంలో
# ఎమ్మెల్యే జారె పర్యటన

**అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 26 ప్రభాతవార్త:**



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు(మంగళవారం) మండలంలో పర్య టించ నున్నారు. ఈ మేరకు మండలంలోని లబ్ది దారులకు మంజూరి కాబడిన 2వ విడత కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కు లను మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా నేరుగా లబ్దిదారుల గృహాలకు వెళ్ళి జారె అందించనున్నారు.

## వాసవి దేవాలయంలో
# కృష్ణాష్టమి వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 26 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు గోపిక, శ్రీ కృష్ణుడి వేష ధారణలతో దేవాలయానికి చేరుకొని శ్రీ కృష్ణుడి పాటలతో ఆడిపాడారు. దీంతో ఆలయం శ్రీ కృష్ణమయం అయింది. అనంతరం చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమం జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా స్థానిక శ్రీ గౌతమి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఆకట్టుకునే విధంగా శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలతో అలరించారు. సాంప్రదాయ నృత్యాలతో పాటలతో వేడుకలను ఘనంగా జరిపారు.

# వైభవంగా నంబూరు వారి రిసెప్షన్ వేడుకలు





వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీలక్ష్మీవెంకటేశ్వర ట్రేడింగ్ కంపెనీ అధినేత

**వైరా, ఆగస్ట్26,ప్రభాతవార్త:** నంబూరి రామారావు, శ్రీదేవి దంపతుల కుమారుడు భరత్ సాయి వివామం భవ్యశ్రీతో శుక్రవారం వివాహం జంగారెడ్డిగూడెలో ఘనంగా జరిగింది. అనంతరం ఆదివారం శబరి గార్డెన్ నందు రిసెప్షన్ వేడుకలు నిర్వహించారు. రిసెప్షన్ వేడుకల్లో నవం దంపతులను అతిధులంతా పాల్గొని పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరు కుటుంబాలకు చెందిన తడికమల్ళ వారి నంబూరు వారి కుటుంబ సభ్యులు వధూవరులను ఆశీర్వదించారు. ఆనందోత్స వాల మధ్య కేక్ కటింగ్ చేశారు. నూతన వధూవరులను పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వనమా విశ్వేశ్వరరావు మణికుమారి దంపతులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పద్మావతి దంపతులు వనమా చిన్న నిర్మల దంపతులు చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు వుండ్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతులు, గజ్జల కృష్ణమూర్తి, మణికుమారి, పెనుగొండ ఉపేంద్రరావు, సరిత దంపతులు, నూకల శ్రీనివాసరావు, వాణిశ్రీ దంపతులు, మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతులు, నూకల ప్రసాద్‌రావు, అన్నపూర్ణ దంపతులు, రంగా సింహాద్రి, ఝాన్సి దంపతులు, ఏడునూతల బుచ్చిరామారావు, శ్రీదేవి, నాళ్ళ నాగేశ్వరరావు, నాగ మల్లేశ్వరి దంపతులు, గుంటి రవి, పద్మ దంపతులు, లయన్స్ సభ్యులు ఫాస్ట్ గవర్నర్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్‌రావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, వజినేపల్లి చక్రవర్తి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పుప్పాల అనంతరామయ్య, మోదుగు లక్ష్మయ్య, రాయపూడి నారాయణరావు, కొల్లా రాంబాబు, హనుమాయమ్మ అతిధులు బంధువులు, బంధుమిత్రులు రిసెప్షన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైరాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వైరా, ఆగస్ట్26,ప్రభాతవార్త:**

వైరా పట్టణంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు రాధాగోపికల వేషధారణలు వేసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంట్లో మహిళలు శ్రీకృష్ణుని బొమ్మలకు నెమలి పించం మెడలో ముత్యాల హారాలు వేసి అచ్చం చిన్న కృష్ణుడిలా ఉయ్యాలలో ఉంచి పూజలు నిర్వహించారు. రకరకాల పిండి వంటలు తయారు చేసి నైవేద్యంగా పెట్టారు. గ్రామాల్లో, పట్టణంలో యువత ఉట్టి కొట్టి సంబరాలు కోలాహలంగా నిర్వహించారు. వైరాలోని కోదండ రామాలయం, శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం, శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృంగేరి జగద్గురు మహా సంస్థానం పాత శివాలయంలో సందర్భంగా స్వామి వారికి త్రిశూల పాశుపత విధానంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందించారు. భక్తులకు శ్రీకేతముక్కల సురేష్‌శర్మ, కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే అష్టం తిధినాడు శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకను జరుపుకఉంటారని, ఈ పవిత్రమైన రోజుప్రపంచవ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకుంటారు అని వివరించారు. హిందూ ఇతిహాసాలతో శ్రీమహావిష్ణువు 8వ అవతారం



శ్రీకృష్ణుడు జన్మదినాన్ని జన్మాష్టములు లేదా గోకులాష్టమని పిలుస్తారని తెలిపారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని శ్రావణమాసంలో లభించే పళ్ళు అటుకుల బెల్లం కలిపిన వెన్న పెరుగు మేగడ స్వామికి నైవేద్యంగా పెడతారని తెలిపారు. ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తాడని అందుకే ఆయనను అందరూ తమ ఇష్టదైవం కొలుస్తారని తెలిపారు.

# జర్నలిస్ట్ బాబురావుకు అరుదైన గౌరవపురస్కారం

**కొణిజర్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్ట్ టీయుడబ్ల్యుజే ఐజేయు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రముఖ ధినపత్రిక రిపోర్టర్ మోటపోతుల బాబురావుకు అరుదైన గౌరవపురస్కారం లభించింది. సోమవారం విశ్వమాత నోబుల్ శాంతి బహుమతి గ్రహిత భారతరత్న అనర్తుల పాలిటికల్పవల్లి మధర్ తెరిసా జాతీయ అవార్డును చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ డే స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ యుఎస్‌ఏ



ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ని విశాఖపట్నంలో జరిగిన అవార్డుల ప్రధా నోత్స వంలో స్థానిక పబ్లిక్ లైబ్రరీలో జరిగని సన్మానం సందర్భంగా జర్నలిస్టు బాబురావుకు అవార్డును ప్రదానం చేస్తూ ఘనంగా సన్మానించి సత్కరించి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పత్రికా రంగంలో అనేక సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అంకిత భావంతో పనిచేసి సమాజంలో మంచి పేరు



ప్రఖ్యాతలు పొందటమే కాకుండా సమాజంలో తమకున్న శక్తి మేర నిరుపేద విద్యార్థులకు అంగవైకల్యం కలిగినటువంటి విద్యార్థులకు వృద్దులకు వివిధ రూపాలలో చేసిన సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డు అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ.... తమకు మహా యోధురాలు ప్రపంచం కీర్తించదగినటువంటి మహాతల్లి మధర్‌గా పిలవబడిన మధర్ తెరిస్సా లాంటి గొప్ప వ్యక్తి పేరుమీద జాతీయ అవార్డు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ అవార్డును తమ తల్లిదండ్రులకు తమ సతీమణికి తమ గ్రామానికి అంకితం ఇస్తున్నట్లు బాబురావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డా॥ వైఎస్ చిన్నారావు, యూనివర్సిటీ వైశాన్సులర్స్, డే స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు అండగా లయన్స్‌క్లబ్




**వైరా, ఆగస్ట్26,ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా ఎటువంటి పనులు చేసుకోలేక ఇబ్బందిపడుతన్న నిరుపేదలను లయన్స్‌క్లబ్ ఆఫ్‌వైరా ఎల్లవేళలా అందిస్తుందని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు అధ్యక్షతన జరిగిన రాయపూడి వెంకటేష్, రజిని దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వారి సహకారంతో నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం కేకట్ కటింగ్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మధర్‌థెరిస్సా జయంతి వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్‌ఓటయ్య మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేశారు. మధర్‌థెరిస్సా చేసిన సేవలు సృష్టి ఉన్నంతకాలం గుర్తుంచుకునే విధంగా చేశారని ఎంతోమంది కుష్టు వారిని ఆదరించి వారికి అండగా ఉన్నారని, నేటికి ఆమె స్థాపించిన సంస్థల ద్వారా సేవలు కొనసాగడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పిఆర్‌వో ఏపూరి రాజారావు, నూకల ప్రసాదరావు, చింతోజు నాగేశ్వరరావు, నాళ్ళ నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరి, రాయపూడి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నోట్ ఫోటో కలదు

# సూర్యతండా పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమం

**డ్రైనేజీలను జేసీబీ ద్వారా పూడిక తొలగింపు**

**పరిసరాల పరిశుభ్రత పాటించండి**

**సీజనల్ వ్యాధుల నిర్మూలనకు సహకరించండి...**

**పంచాయితీ కార్యదర్శి సంతోష్.**



**కారేపల్లి, ఆగస్టు 26,, ప్రభాతవార్త:** సింగరేణి మండలం సూర్యతండా గ్రామపంచాయితీలో సోమవారం గ్రామ పంచాయితీలో కచ్చా డ్రైనేజీలో జేసీబీ ద్వారా పూడికను తొలగించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి సంతోష్ పర్యవేక్షణలో గ్రామ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ స్దానిక ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రధానంగా సీజనల్ వ్యాధులు నిర్మూలన పరిసరాల పరిసరాల పరిశుభ్రత అంశాలపై పలు సూచనలను అందజేశారు. దోమల వ్యాప్తిని నిరోధించే క్రమంలో గ్రామ పంచాయితీ చేపట్టిన చర్యలకు సానుకూలంగా ప్రజలు స్పందించాలన్నారు. ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ప్రదాన రహదారులు వివిధ కాలనీలలో చెత్తా చెదారం తొలగించి పంచాయితీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించారు.



# షరుతులు లేని రుణమాఫీ అమలుచేయాలి

**- నేటి కలెక్టరేట్ ఎదుట ధర్నాని జయప్రదం చేయండి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మినేని సుధాకర్**

*పెనుబల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫిఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలుచేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫి కేవలం 50 శాతం మాత్రమే పూర్తవగా ఖమ్మం జిల్లాలో 30 శాతం మాత్రమే అమలైందన్నారు. జిల్లాలో 3,71,152 మంది రైతులకు గాను 1,15,343 మంది రైతులు మాత్రమే రుణమాఫి నుండి విముక్తులయ్యారి, దీంతో మిగిలిన రైతులు తీవ్ర నిరాశ, ఆందోళనకు గురవుతున్నారన్నారు. రేషన్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్, పీఎం కిసాన్ నిబంధనలు, రూ. 2 లక్షలు పైబడి ఉన్న మొత్తం చెల్లిస్తేనే రుణమాఫి వర్తిస్తుందనే నిబంధనల వలన లక్షలాది మంది రైతులు రుణమాఫికి దూరమవుతున్నారన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫి తప్పక చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా, వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకుంటున్నా, ఎప్పుడు రుణమాఫి అవుతుందో స్పష్టత లేదన్నారు. రేషన్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్, పిఎం కిసాన్ నిబంధనలు లాంటి షరతులు ఎత్తివేసి అందరికీ రుణమాఫి అమలుచేయాలని, రూ. 2 లక్షల పైబడి ఉన్న రుణం మొత్తం చెల్లించాలనే నిబంధనలను సడలించాలన్నారు. పహాణిపై ఇచ్చిన పంట రుణాలు, చనిపోయిన రైతుల పంట రుణాలను కూడా బేషరతుగా రద్దుచేయాలన్నారు. నిర్దిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికీ రుణమాఫి పూర్తి చేయాలన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రైతు రుణమాఫి షరతులు లేకుండా తక్షణమే అమలుచేయాలని నేడు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఉదయం గం. 10.00లకు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెన ుబల్లి పిఏసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య, వట్టం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీను ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలుచేయాలి

*తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీని ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలుచేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్ మియా కోరారు. మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం గ్రూప్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా అర్హులైన రైతులకే చెందాలని, అందు కోసం రైతులు, రైతు సంఘాలతో సలహాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చించి, అందరికీ చేస్తామని చెప్పిందని, కానీ నేడు ప్రభుత్వం ఆ ఊసే మరిచిందన్నారు. కోటి ఆశలతో రైతాంగం కాంగ్రెస్ పార్టీని అధికారానికి తీసుకొస్తే హామీల అమల్లో రైతు సమస్యల పరిష్కరించడంలో కాలయాపన చేస్తూ మాటలతో రైతాంగాన్ని మోసం చేస్తుందని వారు విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారమే రుణమాఫీకి 38 లక్షల 37 వేల 848 మంది రైతులు రుణమాఫీ చేశామని అధికారికంగా ప్రకటించారు. 31 వేల కోట్లు రుణమాఫీకి అవసరం అని, లెక్కలె తేల్చి బడ్జెట్‌లో 26 లక్షలు కేటాయించిందన్నారు. 17933 కోట్లు పంచామని పంచపాండవులు మంచం కోళ్ళులాగా మూడని చెప్పి



రెండు చూపించినట్లు ఉందని వారు తెలిపారు. రూ. 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలుచేయాలని లేని పక్షంలో అమలు అయ్యేంత వరకు ఉద్యమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘువ, నారాయణ, భిక్షం, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్, రామకృష్ణ, పిచ్చయ్య, నరసరావు, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

*తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త*



తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ప్రార్థించే పెదవుల కన్నా, సహాయం చేసే చేతులు మిన్న అన్న మదర్‌థెరిస్సా మాటలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, సీనియర్ సభ్యులు అనుమోలు సర్వేశ్వరరావు, సెక్రటరి కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, లయన్ సభ్యులు యాచవరపు వెంకటరెడ్డి, ఎర్రి నరసింహారావు, తోట శ్రీనివాసరావు, చాపల నరసింహారావు, పొట్టేటి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చల్లగండ్ల మాతృమూర్తి మృతి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల, ఐడిసి చైర్మన్ మువ్వా

*సత్తుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు మాతృమూర్తి అన్నపూర్ణమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆమె మ మృతివార్త తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు కాకర్లపల్లి రోడ్డులోగల చల్లగుండ్ల స్వగృహానికి చేరుకొని ఆమె పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నర్సింహారావును పంామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అన్నపూర్ణమ్మ పార్థీవ దేప ాన్ని సందర్శించి నివాళులు



అర్పించిన వారిలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు సోమరాజు, సీతారామరాజు, మున్సిపల్ కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.




# కల్లూరులో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

*కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*



శ్రీకృష్ణాష్టమి వేడుకలు జన్మదిన వేడుకలను కల్లూరులో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, శ్రీ కృష్ణుడి వేషధారణలు ఆకట్టుకున్నాయి. సోమవారం ఉదయం నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. శ్రీ కృష్ణుడి ఆలయాల్లో రద్దీ నెలకొంది. చిన్ని కృష్ణయ్య ప్రీతిపాత్రమైన పాలు, నెయ్యి, వెన్నె తదితర ఆహార పదార్థాలన నైవేద్యం సమర్పించారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు కృష్ణుడి వేషం, గోపిక వేషాలు వేస్తూ మురిసిపోయారు. శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుక పోటీపడ్డారు. అలాగే మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు మహాధర్నాను జయప్రదం చేయండి

*తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త*



షరతులు లేని రెండు లక్షల రుణమాఫీ కోరుతూ ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ వద్ద మంగళవారం ఉదయం గం. 10 గంటలకు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కార్య దర్శి నల్లమోతు మోహన్‌రావు కోరారు. సోమవారం దొడ్డా కృష్ణయ్య భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో సగం మంది రైతులకు ఇంత వరకు రుణమాఫీ కాలేని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో రుణమాఫీ పథకం ఉందని, అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చెస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన ఫలితంగా గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ సక్రమమైన పద్ధతిలో చేయకపోవడం వలన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించే అధికారంలోకి తీసుకువచ్చిన రైతాంగానికి ఈ ప్రభుత్వం కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులందరూ రుణమాఫీ కోసం కలిసి పోరాడి 31 రకాల నిబంధనలు తొలగించి రుణమాఫీ పొందడం కోసం ప్రభుత్వంపై పోరాటాల ద్వారా ఒత్తిడి తెచ్చి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఉత్తమ క్లబ్‌లకు అవార్డులు అందచేసిని జోన్ చైర్మన్ కొత్తా రమేష్

నేలకొండపల్లి, ఆగష్టు 26 (ప్రభాతవార్త):

సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టిన వాసవి క్లబ్‌లకు ఉత్తమ క్లబ్ అవార్డులను వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్తా రమేష్, శారద దంపతులు ప్రధానం చేసారు. వాసవి క్లబ్ కపుల్స్ నేలకొండపల్లి, వాసవి క్లబ్ 2020 నేలకొండపల్లి క్లబ్‌లు ఇప్పటి వరకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయా క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు మాటూరి శేషగిరిరావు, గెల్లా శ్రీధర్, గెల్లా సత్యనారాయణ, గెల్లా మధు, గెల్లా శ్రీనివాసరావు, కర్లపాటి భాస్కరరావులను వారు అభినందించి అవార్డులను అందచేసారు. ఇటీవల నేలకొండపల్లి లేని వాసవి భవన్ నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి106ఏ రీజియన్ టు జోన్ 1జోన్ సోషల్ సమావేశం జోన్ చైర్మన్ కొత్తా రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అలాగే, డిస్ట్రిక్ వి106ఏ రీజియన్ 11జోన్ 111 జోన్ సోషల్ సమావేశం పబ్లిక్ ప్రాసిక్యూటర్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ విఎన్ సిల్వర్ స్టార్ కేసిజిఎఫ్ కొత్తా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వాసవి క్లబ్ 2023 నేలకొండపల్లి



సేవలను గుర్తించి ఆక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారిగా ఉన్న గెల్లా రామకృష్ణ, పసుమర్తి శ్రీనివాస్, గెల్లా వెంకటరమణలకు బెస్ట్ అవార్డులను జోన్ చైర్మన్ కొత్తా వెంకటేశ్వరరావు అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు కడవెండి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ పోలిశెట్టి శివకుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దారా నరసింహరావు, దారా మల్లికార్జునరావు, వాసవి క్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బౌద్ధస్తూపం సోయగాలు పర్యాటక అద్భుతం

నేలకొండపల్లి, ఆగష్టు 26 (ప్రభాతవార్త):



సాయంత్రం సంధ్యా సమయంలో పడమటి దిక్కుకు ఒరిగిపోతున్న సూర్యుడు వెదజల్లుతున్న లేత బంగారు కిరణాలతో నేలకొండపల్లి వద్ద గల ప్రముఖ పర్యాటక కేంద్రమైన బౌద్ధస్తూపం సోయగాలు మనోహరంగా కన్పిస్తూ పర్యాటకులను, ప్రజలను అమితంగా ఆకర్షిస్తుండటంతో అద్భుత దృశ్యంగా సోమవారం స్థానిక 'ప్రభాతవార్త' కెమేరాకు చిక్కింది.

# కంచనపల్లి బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన గోపాల్‌రెడ్డి

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

కామేపల్లి, ఆగష్టు 26 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కంచనపల్లి బిక్షపతి కుటుంబాన్ని టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. బిక్షపతి మృతి బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా తమవంతుగా ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు గట్టిగప్పుల నారాయణరెడ్డి, దొడ్డ వేణు, మాలోత్ బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాహుల ఎదురుచూపు గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం

కామేపల్లి, ఆగష్టు 26 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. గత ఫిబ్రవరి నెలలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియగా నాటి నుంచి గ్రామ పంచాయితీల పరిపాలన ప్రత్యేక అధికారుల చేతిలోకి వెళ్ళింది. లోకసభ ఎన్నికలు పూర్తి కాగానే పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుందని అందరూ ఊహించారు. అయితే బీసీ జనాభా బీసీ గణన పూర్తయిన తర్వాతే ఎన్నికల నిర్వహిస్తారని సంకేతాలు రావడంతో ఆశావాహుల ఆశలపై నీళ్ళు చల్లినట్లైంది.

# రైతులకు రైతు భరోసా ఎప్పుడో...?

కామేపల్లి, ఆగష్టు 26 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలంలో మరో నెలలో వానాకాలం పంటల సీజన్ ముగుస్తుండటంతో రైతు భరోసా ఇంకెప్పుడిస్తారని రైతన్నలు ప్రభుత్వం వైపు దీనంగా చూస్తున్నారు. ఎకరానికి రూ.7,500లు చొప్పున 2 సీజన్లకు కలిపి రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలలో హామీ ఇచ్చింది. ఇందుకు 5 లేదా 10 ఎకరాలకు సీలింగ్ విధించాలని ప్రభుత్వం చూస్తోంది.

# మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడుగా ఇమ్మానుయేల్

పెన్‌పహాడ్, 26ఆగష్టు, (ప్రభాతవార్త):

పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అధ్యక్షతన సోమవారం మండల పరిధిలోని అనంతారంలో గల క్రీస్తు ప్రేమ మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# బాధిత కుటుంబానికి మైనార్టీ నేత చేయూత

కారేపల్లి, ఆగస్టు 26, (ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కారేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన చింతల చిన్న శ్రీను భార్య చింతల వజ్రమ్మ గత సంవత్సరం నుండి వెన్నుపూస వ్యాధితో బాధపడుతోంది. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీను ఆమెకు వైద్యం ఖర్చుకు స్తోమత లేక బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ సోమవారం బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ ఎండి ఖలియుల్లాఖాన్, ఆదర్శ రామారావు, మేస్త్రివి ఉపేందర్, గజ్జల శ్రీనివాసరావు, చింతల శ్రీను, రాములు, కగగాని బాలకృష్ణ, ఎరగడ్డి ఉపేందర్, కాకాటి వినీత్, తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

కారేపల్లి, ఆగస్టు 26, (ప్రభాతవార్త :

ఆర్థిక కుటుంబ సమస్యలతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..... మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన అన్వేష్ దొర (32) తండ్రి 2 సంవత్సరాల క్రితం మరణించారు. దీంతో పాటుగా భార్య, భర్తల మధ్య చిన్న తగాదా రావడంతో అన్వేష్ తన భార్యకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోమద్యానికి అలవాటు పడిన అన్వేష్ మనస్తాపానికి గురై



సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకున్నాడు. ఇది గమనించిన తల్లి రాంబాబు ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించేదుకు ప్రయత్నించగా మార్గమధ్యలోనే మృతి చెందారు. తల్లి రాంబాబు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని కారేపల్లి ఎస్సై రాజారాం ఆదేశాలతో సిబ్బంది సందర్శించి పంచనామా నిర్వహించారు. అనంతరం అన్వేష్ తండ్రి 2 సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతి చెందడంతో అందుకు సంబందించి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయం కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా రాకపోవడంతో మనస్తాపం చెంది మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# కూకట్ల నారాయణ మృత దేహంకు నివాళ్లు అర్పించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, ఆగష్టు 26 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో కూకట్ల నారాయణ (90) సోమవారం మృతి చెందటంతో మృతదేహంపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారాయణ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# కౌండిన్య గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా చింతలపాటి రవి

మోతె,26ఆగష్టు,(ప్రభాతవార్త):

కౌండిన్య గౌడ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామానికి చెందిన చింతలపాటి రవిని నియమిస్తూ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ,ప్రముఖ న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజానికి మేలు జరిగే పనులు చేయాలని సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. చింతలపాటి రవి మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి ,సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు, సంక్షేమం కోసం ,సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలి

- తమ ప్రభుత్వంలో జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుంది
- అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తాం
- ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**పాల్వంచ, ఆగస్టు 26 – ప్రభాతవార్త:** జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లాలోని పాల్వంచ జెన్కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్‌క్లబ్‌ను ఆయన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని, తమ ప్రభుత్వంలో విలేఖరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందని అన్నారు. ఆ ట్యూబులు, ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేఖరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంపై కోర్టులో విలేఖరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని, తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కేటీపీఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసబాబు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఏపీఆర్‌వో అస్గర్ హుస్సేన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్‌పాషా, ప్రెస్‌క్లబ్ నిర్మాణ దాత నల్ల సురేష్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవ అధ్యక్షులు సంజీవ్‌కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, రజాక్, వెంకటనారాయణ, అబ్బురాం, కృష్ణమూర్తి, జైనుల్లా బుద్దీన్, జగదీష్, వాజీద్, వై.శ్రీనివాసరావు, కల్లోజి శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోనేరు చిన్ని, దేవీ ప్రసన్న, నాగా సీతారాములు, సీపీఎం, సీపీఐ పట్టణ మండల కార్యదర్శులు, దొడ్డ రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్‌లైన్ నాయకులునిర్మల రాంబాబు, జలీల్, ఎంఏ వజీర్, చారుగుండ్ల రమేష్, ఎంఏ మజీద్, రాజేందర్, కోటేశ్వరరావు, అంకిరెడ్డి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురిని శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

# సిఐడి పంజా..

ఖమ్మంలో పలు హాస్పటల్స్‌పై సిఐడి కేసులు నమోదు

సిఎంఆర్‌ఎఫ్ నిధుల కోసం తప్పుడు బిల్లులు

ఖమ్మంలో వెలుగులోకి వచ్చిన ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాకం

**ఖమ్మం ప్రభాతవార్త:** ఖమ్మంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు సిఎంఆర్‌ఎఫ్ నిధులను కొల్లగొట్టేందుకు తప్పుడు మార్గంలో బిల్లులు మంజూరు చేయడంతో సిఐడి పోలీసులు సోమవారం కేసులు నమోదు చేశారు. పేషంట్లతో కుమ్మక్కై పర్సంటేజీల రూపంలో ఖమ్మంలో అక్రమ మార్గాన డబ్బు దోచుకునేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. డబ్బే పరమాదిగా ఎంచుకొని తప్పుడు మార్గాలు అన్వేషించి సిఐడి పోలీసులకు అడ్డంగా బుక్కయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చకు దారి తీసింది. ఖమ్మంలో శ్రీ వినాయక హాస్పిటల్, జె.ఆర్.ప్రసాద్ హాస్పిటల్, శ్రీకర హాస్పిటల్, వైష్ణవి, సుజాత, విశ్వాస్, శ్రీసాయి మల్టి స్పెషాలిటి హాస్పిటల్స్‌తో పాటు మరికొన్ని హాస్పిటల్స్‌పై కేసులు నమోదు చేశారు. హాస్పిటల్స్‌కు వచ్చే పేషంట్లకు వైద్య సేవలు అందించి వారికి లక్షల కొద్ది రూపాయల తప్పుడు బిల్లులు చూపి పేషంట్ బంధువుల నుంచి డబ్బులు కొల్లగొట్టిన ఉదంతంపై సిఐడి విచారణ చేపట్టింది. ఈ విచారణలో చిన్నపాటి వైద్యానికి కూడా లక్షలాది రూపాయల బిల్లులు సృష్టించి ప్రభుత్వ ఖజానా సిఎంఆర్‌ఎఫ్ నిధులు బిల్లుల రూపంలో తీసుకొనే ప్రయత్నాలకు అడ్డుకట్ట పడింది. సిఐడి చేపట్టిన విచారణలో పలు ఆస్పత్రులు చేసిన నిర్వాకం వెలుగులోకి రావడంతో ఆస్పత్రి వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆయా ఆస్పత్రుల నిర్వహణపై త్వరలో మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. ఖమ్మంలో వెలుగులోకి రాని మరో ఆరు హాస్పిటల్స్ పనితీరుపై కూడా నిఘా పెట్టినట్లు తెలుస్తోంది.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

డిఎంఅండ్‌హెచ్‌వో సుబ్బారావు



**ఖమ్మం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణంలో సీజనల్ వ్యాదులు విస్తరించకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి.సుబ్బారావు తెలిపారు. సోమవారం 42వ డివిజన్‌లో పర్యటించి ఉచిత వైద్య శిభిరాన్ని దర్శించి స్థానిక ప్రజలను కలిసి నివారణ కార్యక్రమాలైన శానిటేషన్, నీటి నిల్వలు, డి వాటరింగ్, డ్రైడే యాక్టివిటీస్, స్ప్రేయింగ్‌ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటిలో పూల కుండీలు, ఎయిర్ కూలర్లు, డాబాపై నీటి నిల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉంటే నీటి నిల్వలు ఉండవని, దోమలు పెరగవని, దోమటు కుట్టవని తద్వారా సీజనల్ వ్యాదులు సోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. మెడికల్ క్యాంపులో వివరాలు తెలుసుకొని ఆరోగ్య సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి జ్వరం సర్వే జరుపుతూ వ్యాదుల పట్ల, నివారణ కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వైద్యాదికారి ప్రతి పాజిటివ్ ఇంటికి వెళ్లి చూడాలని వారి చుట్టు పక్కల ఇళ్లలో సిబ్బందితో కాంటాక్ట్ శాంపిల్ కలెక్ట్ చేసి టీ హబ్‌కి పంపి పరీక్షలు చేయించాలని తద్వారా యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ చేయించి తగు నివారణ కార్యక్రమాలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయనిర్మల, వైద్యాదికారి దేవశ్రీ, సూపర్‌వైజర్లు జైపాల్, మన్నన్, వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# బుగ్గవాగు పూడికతీత పనుల ప్రారంభం



**ఇల్లెందు, ఆగస్టు 26,పభాతవార్త్:** పట్టణంలోని బుగ్గవాగులో పేరుకుపోయిన చెత్త చెదారంతోపాటు నీటి ప్రవాహానికి అడ్డవస్తున్న మట్టి తొలగింపు కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. గత కొ ంతకాలంగా పిచ్చి మొక్కలతో నిండిపోయిన బుగ్గవాగు పనులను జెసిబితో తొలగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఎస్‌డి.ఆజాం, అంకెపాక నవీన్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ నరిసింహరావు తదితరులున్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364